Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక ౦-౧-౨

గోలకొండపత్రిక

౧౦౨౪౭౫ ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ తా. ౯. ౧౯౫౨ చిత్రభాను నిజ జ్యేష్ఠ బ॥ ౧౧ (౩-౧౦-౧౩౫౧ఫ.) గురువారము ● సంచిక ౧౯

రష్యా సేనలకు విషమస్థితి

ఈజిప్టులో జర్మను సేనల పోటు నిరోధించబడినది

జులై 3, రవతేదులలో తెల్పబడిన ... యుద్ధ సమాచారములిక్కడ వివరించబడుచున్నవి

చైనా

బర్మా

ఆస్ట్రేలియా

అల్యూషియను దీవులు

ఈజిప్టు యుద్ధము

ఈజిప్టు ప్రభుత్వము

మధ్యప్రాచ్య ప్రాంతములో నౌకలపై దెబ్బలు

రష్యా

జర్మనీపై విమానాల దాడులు

జులై ౯,౧౦ తేదీల వార్తలు

జపానులో విమానాల నష్టాలు

అమెరికా

ఫ్రాన్సు

అమెరికాలో వస్తువుల ధరలు

ఆక్షేపణలకు చర్చిల్‌గారి సమాధానము

టోబ్రూకు పతన కారణముల వివరణ

కర్నాతచర్చిల్ గారు కరతాళధ్వనుల మధ్య తనప్రత్యుత్తరమిచ్చిరి-వారిప్రసంగంలోని ప్రధానభాగాలు ఇవి

"ఇప్పుడొకమహాసంగ్రామం చెలరేగుచున్నది-అయినను, ఎంతటినిశ్శృంఖల స్వాతంత్ర్యాన్ని ఈచర్చలో సభ్యులుప్రదర్శించగలిగినారో చూడుడు-ఇదేసమపార్లమెంటరీసంస్థల ప్రత్యేకత-మంత్రివర్గంపైవిశ్వాసాన్ని చలింపజేయుటకుతోడి నప్రతివిమర్శ చేయబడినది-అందినప్రతిరాయివిసరబడినది-మంత్రులు అసమర్థులని నిరూపించుటకు వారిఆత్మవిశ్వాసాన్ని సడలించుటకు విశేషకృషి జరిగినది-మంత్రివర్గము తనకిర్వగల సహాయమును గురించి సైన్యములో శంకలనురేకెత్తించుటకు ప్రయత్నముజరిగినది- చెమటోడ్చి తాము ఉత్పత్తి చేస్తున్న యుద్ధపరికరాలనుగురించి కార్మికులను శంకాన్వితులనుచేయుటకు పూనిక చూపించబడినది ఇంతేకాదు-మంత్రులందరు ఉత్సవ విగ్రహములనియు ప్రధాని మహానిరాట్టనియు చూపించుటకు పట్టుదలప్రదర్శించబడినది- ప్రధానమంత్రికినశక్తినిగురించి తనకొకశంకకలిగించుటకు దేశ ... తనిపామార్థ్యంపై అనుమానాన్ని పుట్టించుటకువిశ్వయత్నము జరిగినది ఈవిమర్శనంతటినీపత్రికలద్వారా, రేడియోలద్వారా ప్రపంచమువిన్నను- మనమిత్రులు దీనివిని విచారింతురు-మనశత్రువులుసంతోషింతురు-అయినను ఈవాక్స్వాతంత్ర్యమువుండవలెననియే నాకోర్కె-ఏ ఇతరదేశముకాని, శాసనసభకాని, ప్రాణాంత ప్రమాదకరమైన నేటిపరిస్థితిలో ఈ స్వాతంత్ర్యాన్ని ఉపయోగించుకొన సాహసించలేవు- "ఈజాతిలో ఇప్పుడు జరుగుచున్న బ్రహ్మాండమైన యుద్ధమునుంచి ఈచర్చపైదృష్టి నాయనస్సుత్రిప్పి, నాతలపులను దీనిపైకేంద్రీకరించుట చాలాకష్టముగా వున్నదని నేనిక్కడ అంగీకరించవలెను-ఏక్షణములోనైనను మనము ప్రమాదభరితమైన వార్తను వినవచ్చును.

మనం ౫౦,౦౦౦మందిసైనికులను కోల్పోతిమి వారిలోఅధికసంఖ్యాకులు యుద్ధఖైదీలుగాశత్రువులోపడిపోయిరి- చాలాయుద్ధపరికరాలు శత్రువుచేతిలో పడిపోయినవి-

"రోమెల్ పురోగమనంవల్ల టర్కీలో, స్పెయిన్‌లో, ఫ్రెంచిఉత్తరఆఫ్రికాలో మనకు ఏయేప్రతికూలఫలితాలు కలుగనున్నవో ఇంకా తెలియదు- మధ్యప్రాచ్యంలో నేమి, సోవియట్ యూనియన్‌లో నేమి, ఈసమయంలో మనఅవకాశాలకు ఆటంకపడుచున్నది-ఫ్రాన్సుపతనంతర్వాత ఇంతటిప్రమాదం మనకు కొరోకటిఏర్పడలేదు

టోబ్రుకులో ప్రతిఘటనచాలించవలెనని నేనిర్ణయం టోబ్రుకులోనేజరిగినదా, లేక లండనులోజరిగినదాఅని సర్ జాన్ వార్డ్‌లా-మిల్నె గారడిగినారు-ఈనిర్ణయాన్ని టోబ్రుకుదుర్గ దళాధిపతియే చేసినాడు-తలవనితలంపుగా ఇదిజరిగినది,

"శత్రువుముందుగా ముట్టడిప్రారంభించినాడు-గాని లేకపోతే, మనముట్టడిజానుల వెంబడిభాగంలోప్రారంభమైవుండేది- ముట్టడికి శత్రువుసన్నిద్ధపడుచున్నాడని తెలిసినంతనే,మనంకునరక్షణస్థానాలలోనిలిచివుండవలెనని శత్రువునుముందుగాముట్టడించనిచ్చి తర్వాతపూర్తిబలంతో అతనిపైఎదురుముట్టడిసాగించవలెనని నిర్ణయించబడినది-

"ఇటీవలదండయాత్ర ప్రమాదానికి పాల్పడపోతున్నట్లుగనబడినదండియాకు చాలాబ్రిటిష్ సైన్యాలనుపంపవలసివచ్చినది- మధ్యప్రాచ్యానికియేగాక, సిద్ధంగావున్నమరికొన్నిసైన్యాలను అక్కడకే ఉంచవలసివచ్చినది- మధ్యప్రాచ్యసైన్యాన్ని బలతరముటగాను గతిందినరెండేళ్లుగాబ్రిటిష్ప్రభుత్వము మిక్కిలిప్రయాసపడినది- ఈదేశంనుండిసముద్రాంతర సామ్రాజ్య దేశాలనుండి అమెరికానుండి ౯౫౦౦౦౦కు,పైగా సైనికులు, ౪౫౦౦టాంకులు, ౬౦౦౦విమానాలు ౫౦౦౦ ఫిరంగులు, ౫౦౦౦౦మరఫిరంగులు, ౧౦౦౦౦౦ పైగామోటారుబండ్లు వెళ్లినవి-

"బ్రిటిష్ప్రభుత్వ యుద్ధనిర్వహణవిధానానికి సంబంధించినంతమట్టుకు నేనువిమాత్రము లోపము చేయలేదని చెప్పగలను- శత్రువున తిరాలలోదిగితే తరిమివేయుటకు ఉపయోగించవలసిన నౌకాదళనదళాలను బ్రిటిషువిదేశాలకు పంపించినది- కానిమనం సైబలోయకు ౪౫౦౦ టాంకులను, రష్యాకు ౨౦౦౦కుపైగా టాంకులను పంపించినాము- రష్యనులునటాంకులను జర్మనులమీదమిక్కిలి సామర్థ్యంతో ఉపయోగిస్తున్నారు-

"ఇకడైవ్ బాంబర్లసంగతి ప్రముఖులగు వనమానికాధికారులలో అనేకులుడైవ్- బాంబర్లను లెక్కచేయరు- వీరిఅభిప్రాయం గౌరవింపదగ్గవి- వీరిసలహావల్ల సేవనిమిత్తరంగు పైటర్ తయారుచేయబడినది- ఈపైటర్ విమానాలే బ్రిటన్ యుద్ధంలోచాలాజర్మన్ డైవ్- బాంబర్లను నాశనంచేసినవి- (హర్షధ్వనులు) మనసైన్యదళాలు డైవ్ బాంబర్లను అడుగుచున్నామనుటకు సందేహంలేదు- రెండేళ్ళక్రిందనే వాటికొరకు ఆర్డర్లుపంపబడినవి- అధికసంఖ్యలో ఇవి ఇంకా అందలేదు, డైవ్-బాంబర్లను కొందరు చులకనచేస్తున్నారు- ఇదిచాలాతప్పుఅని నా అభిప్రాయం- ఎందువల్లనంటేజర్మనీమీదపడి యుద్ధం సాగించుటకుమనకుగలసాధనం ఈ బాంబర్ విమానాలే- మొహపురాడులుజరుగుచున్నప్పుడు అదిమనకుకష్టముతెలపోయింది- నానాటికి మన దాడులు హెచ్చుతేగాని తగ్గవనిజర్మనులకు తెలుసును- మనదాడులవల్లజర్మనీనుండి మన మిత్రులకుఉపద్రవము కొంతతగ్గును- జర్మనుపరిశ్రమలకు, సబ్‌మెరీన్ నిర్మాణశాలలకు నష్టముకలుగజేయుచున్నవి-

"ఆంతకుమునజీవితాలలోనం మనముపోరాడుచున్నాము- (హర్షధ్వనులు) మునమ్మాటికి విజయంకలిగితీరునని అనుకొనుటకువనకు హక్కులేదు- కానిమనవిధిని ఆలక్ష్యముచేయకుండాపెరచేర్చితే- విజయముకారాకతప్పదు- పార్లమెంటువారివిధిప్రభుత్వాన్ని మార్చుచెయ్యడమో లేక ఆజ్ఞాపించడమోగాని మరొకమార్గంలేదు-

---

సైనికులకు నివాసాల సరఫరానిర్బంధము

భారతదేశంలోసేనలకు సహాయముగాచాలా సేనలును, దూరప్రాచ్యమునుండితేచివచ్చినవారలుఅనేకులును భారతదేశములో వచ్చిచేరుటవల్ల నివాసములుదొరకుట కష్టమైనది- అందువల్ల ఎక్కడగాని యింటిలోసైనికులకునిర్బంధముగా నివాసమును ఇవ్వవలెననికోరుటకై అధికారము ప్రభుత్వమునకుకలుగుటకు భారతదేశరక్షణ నియమావళిలో ... నియమమును చేర్పవలసిన అవసరముకలిగినదని యిండియాప్రభుత్వమువారు ఒకప్రకటనను జారిచేయవలసినగావించినారు ఏయింటిలో గానిఉండేవారిపోదాముటానికి లేకవర్తానికిభిన్నులైనవారలను చేర్చుకుండునట్లు అన్నివిధములప్రయత్నించెదమని ఆప్రకటనలో అభయము మొసగబడినది-

ఇకక్రొత్తనియమములోని విశేషాంశాలు తెలుపబడుచున్నవి-కంటోన్మెంటులలో నైనచో ఇండియాప్రభుత్వముకు ఇతరత్రనైనచో రాష్ట్రీయప్రభుత్వముగాని కేంద్రప్రభుత్వముగాని అక్కడఏయింటిలోనైననుండేవారలను ఒకఆజ్ఞాపత్రమునందజేసి అపత్రములో తెలిపినవారలకు ఉండుటకుచోటునుగాని, భోజనమునుగాని,లేక రెంటినిగాని యివ్వవలసినదనినిర్బంధము చేయవచ్చును-ఏయింటియొక్కయజమానికిగాని, లేక అయింటిలోనుండేవానికిగాని ఒకఆజ్ఞాపత్రమును పంపిఅయింటిలోనుండే వసతులనుగురించిగాని అందులోనివసించుచున్న మనుష్యులను గురించిగాని భలానాసమాచారమును భలానాఅధికారికిఅందజేయవలెననికూడ ఆయా ప్రభుత్వములు నిర్బంధించవచ్చును-

---

జయపూరులో క్రొత్తసంస్కరణలు

జయపూరుసంస్థానమునకు సర్ మిర్జాఇస్మాయిల్ గారు దివానుకాగానే క్రొత్తసంస్కరణములనుకొన్నిటినిచేసినారు-పరిపాలనలో న్యాయపరిష్కారశాఖకును, క్రియాశాఖకును వేర్వేరుగాస్వతంత్రములుగ నుండునట్లు చేయుటకై మంత్రివర్గములోప్రధానన్యాయమూర్తికి స్థానము లేకుండచేసినారు-ఇప్పుడుమంత్రులసంఖ్య ౭నుండి ౫కుతగ్గించబడినది-మంత్రుల కార్యదర్శులవ్యవస్థనుకూడసంస్కరించి ఒకపద్ధతిలోచేసికొనిపోవుచుండుటవలనను కార్యదర్శులు చేసికొనిపోవుచుండునట్లునుమంత్రులు క్రొత్తక్రొత్తరకపుపద్ధతుల ననుసరించి ఆలోచించేనిర్ణయించేపనుల భారమువహించుచుండునట్లును చేసినారు-

---

సంస్థానాలలో సంస్కరణములమాట

నరేంద్రమండలియొక్క స్థాయిసంఘముయొక్క జూలైనెలలేదివాటిసమావేశమునకు జయపూరుమహారాజాగారు హాజరైరి -క్రిప్సుగారుభారతదేశానికివచ్చిచేసినపనివల్ల సంస్థానాధీశులకుసంబంధించినకొన్నిక్రొత్తప్రశ్నలు ఉదయించినవి, అట్టిముఖ్యప్రశ్నలనుగురించియు క్రొత్తరాజ్యాంగవ్యవస్థలో సంస్థానములస్థితినిగురించియు సభవారాలోచించిరి- ఈప్రశ్నలలో అనేకములను మొదటిమంత్రులసమితిని పరీక్షించుటకై పంపవలెననియు ఆమంత్రులసమితిచేయగలసూచనలను నరేంద్రమండలి స్థాయిసంఘము వారాలోచించవలెననియు నిర్ణయించబడినది-

సంస్థానములలో ఆయాసంస్థానాధిపతియిష్టపడి చేసేసంస్కరణలనుగురించియు సంస్థానాధీశునిసొంతఖర్చులనగాఏమి- అనువిషయమును గురించియుకూడ సభవారాలోచించిరి- సమావేశాంతమునస్థాయిసంఘమువారిఆమోదము పొందినప్రకటనయొకటి పత్రికలకొరకై యివ్వబడినది-సభవారుగావించినతీర్మానములు సభలోనిఅందరికిని సమ్మతములైనవనియు ఆతీర్మానాలనిప్పుడుసంస్థానాలన్నిటికిని విడివిడిగాపంపి అభిప్రాయములు తెలిసికొనబడునని యీ ఆప్రకటనలోనున్నది-

---

ఉన్నచోటినుండికదలరాదు

డాక్టర్ సురేశ్‌చంద్రబెనర్జీగారు బెంగాలు రాష్ట్రశాసనసభయొక్క అసెంబ్లీలో కార్మికప్రతినిధి-వారు ఆరాష్ట్రములోని ఫరీద్పూరుజిల్లాలో గరియాపోలీసుస్టేషను అధికారమువర్తించుపడేశమునుండి దాటిపోరాదనియు, మళ్లీఅన్యథాజ్ఞచేయువరకు ఎక్కడేగాని బహిరంగసభలో ఉపన్యాసము చేయరాదనియు, మూడురోజులలోగా పైచెప్పినప్రదేశములోనికి కలకత్తానుండితరలిపోవలెననియు ఒకఆజ్ఞ భారతదేశరక్షణనియమములననుసరించి జారీచేయబడిన జారీచేయబడినది.

వ్యభిచారనేరములో స్త్రీకూడ శిక్షార్హురాలే

ఇండియను పీనలుకోడ్డు సవరణ బిల్లు ప్రజాభిప్రాయార్థం ప్రకటింపబడుట

(ఈసవరణచట్టము వ్యభిచారనేరమునకు సంబంధించినదైయున్నది "ఒకనిభార్య ఇంకొకపురుషునితో వ్యభిచరించినయెడల ఆమె ఆనేరమునకు తోడ్పడినసహకారిగా శిక్షింపబడుటకు వీలుండదు" అని పీనలుకోడ్డులోని ౪౯౭ సెక్షనులో కలదు.

"అట్టినేరము సందర్భములో భార్యకూడా నేరసహకారిణిగా శిక్షార్హురాలు కాగలదు"-అని ఆసెక్షనుసవరింపబడియున్నదని పీనలుకోడ్డు సవరణచట్టముకోరదానిని మహమ్మదు అహమ్మదు కాజ్మిగారు ఢిల్లీ భారత శాసనసభా సభ్యులు అసెంబ్లీలో చర్చించుటకు తయారుచేసి ఈసవరణ చట్టమునుగూర్చి ప్రజాభిప్రాయమును తెలిసికొను నిమిత్తమై యీబిల్లు ప్రకటింపబడినది.

ఇండియనుపీనలుకోడ్డులోని ౪౯౭ సెక్షనులోకూడా ఒక సవరణచేయవలెనని యీసవరణ చట్టములో చెప్పబడియున్నది-౪౯౭సెక్షనుకు యీ క్రిందివాక్యము చేర్చబడవలెను-

"ఏసందర్భములోనైనను నేరమునకు తోడ్పడినవారలు స్త్రీలయినయెడల, ఆమెల నేరమునకు సహకారిణిగాభావింపబడి శిక్షార్హులు కాగలరు.

ఈచట్టముయొక్క ఉద్దేశములు హేతువులు

(ప్రాచ్యదేశములలో వ్యభిచారము నేదిచాలా హీనమైననేరముగా సదా భావింపబడుచున్నది-మహమ్మదీయధర్మశాస్త్రము ఈవిషయములో చాలాకఠినమైనదండనవిధించెను- వ్యభిచారనేరమునకు మరణదండనవిధింపబడెను-కాని,పాశ్చాత్యసంస్కారమువల్ల దేశములోని ప్రబలఅభిప్రాయములన్నీమారినవి-౧౮౬౦-లో శాసింపబడిన ౪౯౭సెక్షనుచట్టములో మరణదండనవిధింపరాదనియు వ్యభిచారనేరమునకు ఈదేశములోఆచారసిద్ధంగా ఎటువంటిదండనలున్నప్పటికి దానితోనిమిత్తంలేకుండా, ఈదేశములోని ఈస్టుఇండియాకంపెనీవారు న్యాయసభలలో వ్యభిచారనేరమునకు ఖైదుశిక్షగాని, జరిమానాగానిమాత్రమే విధింపబడవలెను-అని శాసింపబడెను. ఆచట్టములో రెండవసెక్షనులో ఈ క్రింది రీతిగా నిబంధింపబడెను

ఏస్త్రీతోనైనను ఇంకొకడువ్యభిచరించినయెడల, ఆస్త్రీయొక్క భర్తకే ఆనేరములో నిందితునిగాపెంచి ప్రాసిక్యూషనుచేయవచ్చునుగాని వ్యభిచరించినస్త్రీని ప్రాసిక్యూషనుచేయుటకు వీలులేదు-

దీనినిబట్టిచూడగా ఒకనిభార్యతో ఇంకొకడు వ్యభిచరించినప్పుడు వ్యభిచారనేరంచేసిన, వారిద్దరిమీదను నేరారోపణచేయకుండా ఆ స్త్రీయొక్క భర్త విడిచిపెట్టవచ్చునేదా, వ్యభిచారనేరం చేసిన ఇద్దరిలో ఒకనిమీద కేవలంగా పురుషునిమీదనే నేరారోపణచేయవలసియుండును.

౧౮౬౦సంవత్సరంలో శాసింపబడిన ౪౯౭సెక్షను చట్టములో ఇంతకన్న స్పష్టంగానిబంధింపబడెను వ్యభిచరించినస్త్రీమీద నేరారోపణచేయుటకూడదు- అనిఆచట్టములో నిబంధింపబడెను-

స్త్రీలుసహజంగా అబలలనియు, తమకు అపకారంజరిగినప్పుడు ప్రతిఘటించలేరనియు కలది స్త్రీలపై అట్టినేరారోపణచేయకూడదని సిద్ధాంతీకరించియుండిరి- కానిఇప్పుడు స్త్రీలస్థితి బాగుపడినది- పూర్వమువలె స్త్రీలుఅశక్తురాలని యిప్పుడు భావింపబడుటలేదు- వ్యభిచారనేరము విషయములో పురుషునియందున్నంతదోషము స్త్రీయొక్క మనముఆరోపించకపోయినను అట్టి నేరములలో ఆమెకూడ కొంతవరకతోడ్పడిన సహకారిణిగా భావించిఆమెనుకూడా శిక్షార్హురాలిగా నెంచవలెను- అందుకొరకే ఇండియను పీనలుకోడ్డులోని ౪౯౭సెక్షనునుసవరించుటకు ఈసవరణచట్టము ఉద్దేశింపబడినది-

౪౯౭సెక్షను ప్రకారంగా స్త్రీని నేరములో ముద్దాయురాలినిగా శిక్షించవచ్చునో లేదో స్పష్టముగాచెప్పబడియుండలేదు-

"ఎవరైననుఒక స్త్రీనివంచించి లేవదీసికొనిపోయినయెడల" అనేవాక్యము ౪౯౭సెక్షనులో కలదు-"లేవదీసికొనిపోవుట" అనేమాటనుబట్టి స్పష్టంగాఉండేది స్త్రీఅనిన్నీ, నేరమునకు స్త్రీని ప్రేరేపించేవాడు పురుషుడనిన్నీ అర్థం కన్పించుచున్నది-ఒకొక్కసందర్భములో పరపురుషుని ప్రేరేపించి తన్ను లేవదీసికొని పోవలసినదిగా స్త్రీ తనంతటతానే నేరకారకురాలైనప్పటికి అట్టిసందర్భములోకూడా ఆమె శిక్షార్హురాలు కాదు- స్త్రీయొక్క ప్రేరేపణవల్లనే వ్యభిచారనేరముజరిగినప్పటికి 'లేవదీసికొనిపోవుట' అనేపనినిపురుషుడే చేస్తాడుగనుక ఆనేరముచేసినందుకుపురుషుడే బాధ్యుడగును—అని ౧౯౧౫ సం-మద్రాసు హైకోర్టువారొకకేసులో తీర్పు చెప్పిరి-(కుమారస్వామి ౩౮ మద్రాసు హైకోర్టు ౩౩౬పుట)

౧౯౧౪సం-లో మద్రాసు హైకోర్టుడివిజను బెంచిముందుకొకకేసు విచారణకువచ్చెను ఒకవ్యభిచారనేరములో స్త్రీకిగూడాసహాయమును,పురుషునకు ఉమాసాలఖైదువిధింపబడెను- ఆహైకోర్టుతీర్పులో న్యాయమూర్తులు స్త్రీని నిర్దోషిగా విడుదలచేసిరి

పురుషుడునిర్దోషిగా విడుదలచేయబడినయెడల స్త్రీమాత్రమేదోషిగా శిక్షింపబడగలదా? అట్టిది అంతకన్న అసంభవం-కాబట్టి ఏసందర్భంలోనైనను వ్యభిచారనేరములో స్త్రీకి శిక్షలేదని తేలెను-ఆమెఅట్టినేరమునుపురికొల్పి ప్రేరేపించినప్పటికి ఆమెకుశిక్షలేదిలేనేలేదు-

ఇట్టిచాలాఅన్యాయం అక్రమంయిందువల్ల చాలాఅపభ్రంశములు జరుగుచున్నవి- అందువల్ల యీసవరణచట్టము తయారుచేయబడినది-దీనివల్ల అంగాయట్టి నేరములు చాలాతగ్గగలవు.

పల్లెలలోని ప్రభుత్వ పాఠశాలలు

(ఒ-వి)చిత్తూరుతాలూకా అనుమర్దాదు ఆర్ చిత్తూరుతాలూకా గొండపాలెంతాలూకాలోనిది.ఇక్కడ గృహసంఖ్య ౬౧,జనసంఖ్య ౩౦౧.ఇందు హిందువులు ౨౯౧,మహమ్మదీయులు ౪, క్రైస్తవులు ౬ కలిగినందున యిరువురుపాధ్యాయులు ఒకబంట్రోతుగల ప్రాథమికపాఠశాలను ప్రభుత్వంవారుఏర్పాటుచేసినారు-జనాభానుసరించి భాషలనుకాపాడవలసింది ప్రభుత్వంలో తెలుగుతెలిసినను కాని తెలుగురానిఇరువురు మహమ్మదీయోపాధ్యాయులను నియమించినారు-ఒకవ్యక్తి అనేకభాషలుచేర్చియుంటాడు- మంచితెలివితేటలుంటాయి-గానిమాతృభాషలో ఎంతఅవలీలగా బాలురమనస్సుకెక్కేట్లు బోధించి చాతుర్యం చూపగలడో ఇతరభాషలలో చూపగలడా?

కాబట్టి క్రిందగ్రామజనులు విద్యాశాఖవారికి వినయపూర్వకవిజ్ఞప్తి పంపగా అయిదుసంవత్సరాలనుండి రెండుభాషలవారినిగా బోధించునట్లుగా రెండు కాలవారినినియమించినారు-గురుశిష్యులలో పరస్పరం ఆదరాభిమానభక్తిశ్రద్ధలనుపుట్టించి తెలుగుభాషలలో సాగుతూ అభివృద్ధినంటే సమయాన ఉపాధ్యాయులమార్పు-

---

హాకీ ఆడనివ్వనందున కత్తితో పొడవవచ్చుట

[ఓ వి]

సిరిసిల్లలో ౮-౭-౪౨ తేదీన మాధ్యమిక పాఠశాలవిద్యార్థులు హాకీఆడుచుండిరి-ఒకఆరవతరగతివిద్యార్థి చివరకువచ్చినందున గేటుపైనుండుమునుఅతడు నిరాకరించెను-క్యాప్టెను అతనిని అటునుండితొలగించెను అందుపై అతడుఇంటికి వెళ్లి ఇద్దరుముగ్గురుపిల్లవాండ్రను, కత్తినితీసుకొనిగ్రౌండుపైకి వచ్చెను కెప్టెను రాఘవకోటేఅందుకు ప్రయత్నింప ఒకఎనిమిదవతరగతి విద్యార్థి అకత్తినిలాగుకొనితనవెంటతీసుకొనిపోయెను-అటుతరువాత అటచాలించిరి- తెల్లవారి స్కూలుహెడ్ మాస్టరుగారితో చెప్పిరి-ఖూనీచేయబోయినవాడు తనతండ్రినితీసుకవచ్చేవరకు తరగతిలోకూర్చుండకూడదు అని ప్రధానోపాధ్యాయులు ఆజ్ఞాపించిరి-తెల్లవారి తండ్రితోవచ్చెను- హాకీపిల్లవాళ్ళయందు గాయపరచప్రయత్నముచేసినవానిని నాలుగుదెబ్బలుకొట్టి, తోడిబాలురతో క్షమాపణ కోరుకొమ్మనిరి- అతడు క్షమాపణకోరుకొనెను

౧౯మంది కాంగ్రెసువారల అరెస్టు

అల్మోరాజిల్లాలో ౧౯మందికాంగ్రెసువారలు భారతరక్షణనియమాలననుసరించి అరెస్టు చేయబడినట్లు వార్తవచ్చినది.

బళ్లు మూయుట

జవహర్లాలు నెహ్రూగారి అభిప్రాయము

పండితజవహర్లాలు నెహ్రూగారు 'నేషనల్ హెరాల్డు'పత్రికలో ఈక్రిందివిధముగ తెలిపినారు.

యుద్ధములో సత్యము మొదటిదైనదికి బాధపడును- మనుష్యుల ఒకరినొకరు చంపుకొని ఆనందించవచ్చుటయుంచి, ఇంకనుఅనేకములైన దైవికోపద్రవములు కలవు- కొన్నిదైవికోపద్రవములు అనివార్యములు కొన్ని నివార్యములు ఇంకనుకొన్నిసంపూర్ణముగ అనవసరములు

విద్యవిశేక్కలో చేరునో, నాకుతెలియదు- స్పెయినులోపోరాటము ఒకవంకజరుగుచున్నప్పుడే ప్రజాస్వామికప్రభుత్వము క్రొత్తబళ్లు కట్టుచు వానివిద్యాకార్యక్రమమును సక్రమముగా సాగించుచుండుటను నేనుచూచితిని చైనాలో సైతము ఏండ్లకొలది ఘోరయుద్ధము జరిగినతర్వాతకూడ ద్వ్యతుగార్చియు, ద్వనివ్యాప్తిని గూర్చియు ఉత్సాహశ్రద్ధలు కానవచ్చినవి-

భారతదేశంలో అట్లుకాదు ఇక్కడ పైనుండి అధికారులు పాఠశాలాధికారులు యుద్ధకాలంలో విద్య మొదటసంభవించే కష్టనష్టము కావించుచున్నట్లుకనిపించుచున్నది-

అప్పుడే అనేకములైన బళ్ళు మూసివేయబడినవి- ఇంకనుఅనేకములు అట్లేకావచ్చును- మద్రాసు రాష్ట్రములో ఉండే ఒక్కటే జీవన్మకాలేజియుం, ఆనేకములైనవార్మల్ స్కూళ్లును మూసివేయబడినవి యుండునటుగాంచితిని నాయెరుకలో కూడ మాపెద్దపెద్దబళ్లు కొన్నిమూసివేయబడవలసినవి. వాటికంటినాలుగైనికార్పొరేషను తీసికొనినారు- సి- ఏ వి- హైస్కూలులో ఒకుండునవిద్యార్థులకుండేదానికి బదులు దానిమీదనికార్యము పనికిరాదని... భారతదేశములో పాఠశాలలను, ప్రతిదియొక్క విద్యాయాత్రను కలకత్తా యుద్ధముచేయబడుచున్నది. (— illegible remainder)

ఇంకొకవిషయమును గమనించదగిన దేమనగా భారతీయులబళ్లుమాత్రమే మూసివేయబడుచున్నవి, బ్రిటిషువారి బళ్లుమాత్రమే తెరచియుంచబడినవి-

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర నిజ జ్యేష్ఠ బ॥౧౧ గురువారము

స్వాతంత్ర్య చతుర్థి

౪ జూలై మొన్న మొన్ననే వచ్చి పోయింది మనకు చవితిపండుగ లెన్నియో కలవు. కాని- అవిమన కు తెలియనివి కావు. ఉత్తర అమెరికా ఖండములో కెనడా దేశమున్నది. దానికి దక్షిణమున అమెరికాసంయుక్తరాష్ట్రము లున్నవి- దాన్ని ఇంగ్లీషులో యునైటెడ్ స్టేట్సు ఆఫ్ అమెరికా లేక సంక్షిప్తముగా యూ. యస్. ఏ. (U. S. A) అని యందురు ఈ అమెరికాసంయుక్తరాష్ట్రములకు (అ. సం. రా.) జులై ౪ తేదీకన్న పవిత్రమైనదినము మరొకటిలేదు- దానికి కారణమేమో ఆ కారణం తెలుసుకొనవలెనంటే అ. సం. రా. చరిత్రచదువుకొనవలసియుండును- క్రీస్తుశకము ౧౬వ శతాబ్దివరకు చదువని వారికి తెలిసిన దేశములుగా [illegible] అదే మనగా అ. సం. రా. లోని వాడు విశేషముగా ఇంగ్లీషువారికి- వారు స్వదేశమగు ఇంగ్లాండునుండి తరలిపోయి అచ్చటనే వలసలు ఏర్పాటుచేసుకొని అక్కడనే నిలచిపోయిరి. కాని ఇంగ్లాండు రాజులు తమవారు పోయినిలచిన దేశం మాదే వారు మా పాలనలో ఉన్నారు, అని వారిని శాసించుచూవచ్చిరి- కొంతకాలంజరిగినది- అ. సం. రా. జనులున్నూ అదే ఇంగ్లీషుజాతి వారు కావున అదే స్వాతంత్ర్యలక్షణాలు వారిలోనూ ఉండినవి- వారు తమమాతృదేశముపై ఇట్లా సవాలు వేసినారు- "మా ప్రతినిధులకొందరిని మీ పార్లమెంటులోనికి తీసుకొనుడు- మాకును అందు అధికారముండవలెను" "మీరు మా అధీనలు మేము చెప్పినట్లా వినవలెను. మేము మీ ప్రతినిధులను పార్లమెంటులోనికి తీసుకొనము" అని ఇంగ్లాండు ప్రభుత్వము ఘాటుగా జవాబిచ్చింది "ప్రాతినిధ్యము లేకుంటే పన్ను కూడాయివ్వదిలేదు (No taxation without Representation" అన్నారు అమెరికా వలసదారు "అదేమి మాట పన్నిచ్చి తీరవలసిందే లేకుంటే భద్రం" అన్నారు ఇంగ్లీషు ప్రభుత్వమువారు అమెరికావారు ఇండి గ్ధావస్థలో ఇరుక్కొన్నారు వారి సైన్యబలము తక్కువ- తిరుగుబాటు చేస్తే యుద్ధం తప్పదు- గెలిచితే సరేసరే, ఓడితే తిరుగుబాటుచేసినవారి తలల కొట్టింతురు- రాజద్రోహపునేరములో జనుల ను ఉరికంబమెక్కింతురు- కాని దేశముందు అంతకంటె ముఖ్యమయ్యెను- అప్పుడే బోస్టను రేవులో జనులు తిరుగబడిరి- ఇంగ్లాండునుండివచ్చిన తేయాకు వ్యాపారం పెట్టెలను ఓడలోనుండి సముద్రములో కి త్రోసి పారవేసిరి. యుద్ధప్రకటన ప్రారంభమయ్యెను-

ముందుఆలోచన యేమి? అమెరికా సం. రా. లోని ముఖ్యనాయకులు ౫౦ మంది ఫిలడెల్ఫియా నగరములో ఒక భవనములో కూడిరి- యుద్ధం సాగింతమా లేక తమ మానమే కోరుకొని లోబడుదమా! యుద్ధమైతే మనం చేతిగాని వారం- దేశమునకువారిచేసిన వార మౌతాము- ఓడిపోతే ఉరిగేవాత్యలకు ఉత్తరవాదులమౌతాము- ఇంకెట్లా అని చేతులు పిసుకుకొన్నారు- ముగ్గురుబుద్ధిమంతులను కాలాకీత్తో కాలదిలిఆలోచించి ఏదో ఒకనిర్ణయం చేయుండన్నా అంత దేశించినారు- ఆముగ్గురున్నూ రాత్రంతా నిద్రలేకుండా తీవ్రముగా ఘోరముగా ఆలోచించినారు. తమఆలోచనపైననే తమదేశముయొక్క భావిగతి ఆధారపడియున్నది తెల్లవారింది- వారు ఇంకా తమనిర్ణయమును సిద్ధము చేయుచునేయున్నారు- ప్రక్కహాలులో ౫౦ మంది పెద్దమనుష్యులు ఆతురతతో నిరీక్షించుచున్నారు- తుదకు ముగ్గురుమూర్తులు తాము వ్రాసిన తుదితీర్మానమును చేతబట్టుకొని భవనములో ప్రవేశించినారు- ఆముగ్గురుమూర్తులెవ్వరు?

ఒకడు వర్జినియాలోని వ్యవసాయకుడు

—థామస్ జఫర్‌సన్

రెండవవాడు బోస్టన్ నగరవాసి

—జాన్ ఆడమ్సు

మూడవవాడు ఫిలడెల్ఫియాలోని అచ్చు పనివాడు (ప్రింటర్) అగు

—బెంజమిన్ ఫ్రాంక్లిన్

వారువ్రాసితెచ్చిన కాగితం అందరూ చదువుకొన్నారు- ఒకరిమొగం ఒకరుచూచుకొన్నారు- అంతా నిశ్శబ్దం- ఆనిశ్శబ్దాన్ని భేదించుచు జఫర్సన్ ఘాటుగా మాట్లాడినాడు- ఆడమ్సు తన ఉద్దేశమును ప్రకటించినాడు- లీ అనేఅతడు ఆవేశముతో మాట్లాడినాడు- మళ్ళీనిశ్శబ్దం- మళ్ళీఒకడా నిశ్శబ్దాన్ని భేదించినాడు "ఈ స్వాతంత్ర్య తీర్మానముపై మనం సంతకం చేస్తే మా మకు ,మనసోదరులకు మన ప్రజలందరికి ఏమి కొరుకుతుందో తెలుసునా? గండ్రగొడ్డండ్లు! ఉరికంబాలు! గోరీలు!!" మళ్ళీనిశ్శబ్దం- అట్టి నిశ్శబ్దవాతావరణములో ౫౦ మందిలోనిఒక అజ్ఞానవ్యక్తి లేచినిలబడెను- మహోద్రేకముతో ఇట్లు ఉపన్యసించెను—

"అ. సం.— సగోత్రులకు ఉరిత్రాళ్ళు గండ్రగొడ్డండ్లే లభించు గాక! దేశములోని వధ్యశిలలన్నింటిపై మనగొంతులను ఇంగ్లీ వారుసాగదీయుదురుగాక! ప్రతిశిలయుఒక గోరీరాతిగామారునుగాక ప్రతివృక్షాన్ని ఉరికంబముగా ఏర్పాటు చేయుదురుగాక ప్రతిగృహమును ఒకశ్మశానభూమిగాపరివర్తింపజేయుదురుగాక ఈ కాగితముపై అంకితమైనవాక్యాలుమాత్ర మెన్నటికిని మాసిపోవు అవి "అక్షరములు" వెలుగుల వధ్యశిలలపై వారుమనరక్తాన్ని గుమ్మరింతురుగాక గొడ్డండ్లనురంజితంగా చేయ ప్రవిరక్తిం[illegible] ఒక్కొక్క స్వాతంత్ర్యయోధుడు జన్మమెత్తగలడు ప్రతివాని ఆత్మాశ్రమములోనున్న దేవునివద్ద తాలను ధ్వంసము చేయవచ్చు కానియా కాగితముపైనున్న అతడి ఆక్షరములను అతడు తుడిచివేయజాలడు ఈ ప్రమాణపత్రముపైనున్న అక్షరములు మనయొక్క కలుసున్న మైనతర్వాతకూడా బహుదీర్ఘకాలము నిలచియుండును [illegible] ఇప్పుడు [illegible] సందేహించవలెనా? స్వాతంత్ర్యాన్ని కాలుపెట్టి [illegible] మనకు లభించిన ఈ క్షణమే ఉరితాడు మీ మెడలో తగులొక్కనుగాక సంతకం చేయుడు ఈ క్షణమే గండ్రగొడ్డండ్లు మీ మెడ పైన పడవచ్చుగాక దీనిపై సంతకం చేయుడు విజయమో వీరస్వర్గమో ఏదైన సరే ఈ పత్రమును నిలబెట్టుకొనుడు సంతకం చేయుడు [illegible] శాశ్వతముగా ధిక్కరించి యుంచును మీరు [illegible] కలకాలానికి గాను సంతకం పెట్టుండి, ఇదిమానవుల స్వాతంత్ర్యపారాయణ గ్రంథముగా నుండగలదు మానవ స్వత్వముల ధర్మగ్రంథముగా నిలువగలదు"

ఆ యజ్ఞాత మహోపన్యాసకుడు ఇంకను మహోద్రేకమైన ఉపన్యాసమునిచ్చెను- అదంతయు నుదహరించుటకు వీలులేదు ఆ అజ్ఞాతమహానుభావుడెవ్వరో అతని పేరింతవరకు అమెరికావారికే తెలియదు అతడు నిజముగా నిష్కామకర్మి- అతని పేరు ఎవ్వరికని తెలియకపోయెను. చారిత్రకులు [illegible] పోయిరి- కాని అతని మాటలుమాత్రము జాజ్వల్యమానముగా శాశ్వతముగా నిలచిపోయినవి ఆ యజ్ఞాతమహాత్ముడు అలసిపోయి తనకుర్చీలో చేరబడెను- "సంతకం ఇదిగో ఇదిగో" అని ఒకరిపై ఒకరు కలములులాగుకొనుచు అమెరికాస్వాతంత్ర్యప్రకటన నిర్ణయపత్రముపై సంతకముచేసిరి- జయగంటలు ప్రతిగిరిజాన్నుండి ఘోషించెను-

ఈ క్షణమే స్వాతంత్ర్యం
కలకాలం స్వాతంత్ర్యం
"Freedom now and
Freedom for ever"

అని ఆగంటలు ధ్వనించుచు పల్లెపల్లెకు సందేశమంపెను- ఈనిర్ణయము క్రీ. శ. ౧౭౭౬ లో ౪ జూలై నాడు జరిగెను- తర్వాతికథ యేమనగా— ఇంగ్లీషువారికి అమెరికావారికిని యుద్ధంజరిగెను- ఇంగ్లీషువారోడిపోయిరి- నాటినుండి నేటివరకు అమెరికా సంయుక్తరాష్ట్రములవారు సర్వస్వతంత్రులైయున్నారు-

ఇదిఅమెరికాస్వాతంత్ర్య చతుర్థి (జూలై ౪) నాటిపండుగ. ఈపండుగనాడు- అమెరికాలో నేటికిని మహోత్సవములుజరుగును ఈసంవత్సరము మన హిందూస్థానమునుండి హిజ్ఎక్సలెన్సీ వైస్రాయిగారు ప్రభుత్వపక్షాన ప్రజల పక్షానకూడా అమెరికా సం. రా. సభాపతి గారికి ౪ జూలై నాడు తమశుభసందేశమును పంపిరి- అమెరికావారి స్వాతంత్ర్యకాంక్ష జగద్విఖ్యాతము ప్రపంచ జాతులన్నిటిలో అమెరికావారే ఈగుణమందుత్తములు వారు ఇతర దేశాలకన్నను ఎక్కువగా పరదేశాలస్వాతంత్ర్యమును కోరెవారు తమదేశములో నీగ్రోబానిసలు విశేషముగా ఉండిరి- వారికందరికిని స్వాతంత్ర్యమిచ్చిరి- తమసంయుక్తరాష్ట్రములలోనుండి కొన్నిరాష్ట్రాలవారు వేరుపడుదుమంటే వారిని దేశైక్యతకుగాను పోనీయక నిలిపియుంచిరి- అమెరికా దేశములో ఏదేశమందునులేనట్టి ప్రజలప్రాథమికస్వత్వములు వర్తించుచున్నవి. ప్రతిదేశమందును మంచి విషయములలో ఏవో లోపములుండును అమెరికాలోను అట్టిలోపాలున్నవి అందుచేతనే భారతమ్యమునుబట్టి అమెరికావారేఉత్తములని చెప్పవచ్చును వారివశములో ఫిలిప్పైన్ దీవులు ౭౦౦౦ న్నూ వైట్ దీవులును హావై దీవులును ఉన్నవి అందుఫిలిప్పైన్ దీవులకు వారు ౧౯౪౬ లో సంపూర్ణ స్వాతంత్ర్యమిచ్చుటకు వాగ్దానముచేసినారు ఇదివరలోనే ఆదీవులలోనివారికి చాలాఅధికారాలు ఇచ్చివేసియుండిరి-

ప్రపంచ స్వాతంత్ర్యచరిత్రలో ౪ జూలై ౧౭౭౬ వ తేదీ చాలాముఖ్యమైనట్టిది- భారతీయులందరును హెచ్. ఇ. వైస్రాయిగారివలెనే అమెరికనులకు తమ శుభాకాంక్షను హృదయపూర్వకముగా సమర్పించు కొనుచున్నారు అమెరికా స్వాతంత్ర్యమునకు ముఖ్యకారకుడై యుండిన ఆయజ్ఞాతమహాత్మునికి జోహారుల ర్పించుకొనుచున్నారు

==—

హైదరాబాదులో ధరలు పెరిగినవిషయములో ధరలనిర్ణయ సంఘమువారాలోచించినారు- కట్టెల ధర చాలాపెరిగింది-అందువలన ఒక ప్రత్యేక అడవిశాఖఅధికారిని అడవిలో పనిపెక్కువగా పట్నంలోనికిపంపు ఏర్పాటుచేసినారు- మరియు [illegible] జిల్లా అధికారులు కట్టెలబండ్లను తొందరగా నగరంపంపించుటకై కోరబడినారు. రైల్వేవారున్నూ వ్యాగనులిచ్చి కట్టెలనగరానికి తోడ్పడుచున్నారు- న్యాయమూల్యపు దుకాణాలు తెరిపించుచున్నారు-కావలసినవారికి తక్కువధరకు అమ్మించే ఏర్పాట్లు చేయుచున్నారు-జిల్లాలలో ధాన్యంతక్కువకు అమ్మించే ఏర్పాటు చేయుచున్నారు-

చక్కెరబయటినుండి అనేకసంచులువచ్చే ఏర్పాటైంది-దాన్ని బట్టిమళ్ళీ చక్కెరసిద్ధమయ్యేవరకు ఈ సమస్య తీరిపోవును-

• •

విజ్ఞానవర్ధని.

● బొమ్మల బావి

హైదరాబాద నగరంలో పుత్లీబావుళీఅనేస్థలం రెసిడెన్సీదగ్గరఉండేది-దానికాపేరు ఎందుకు వచ్చెనో చాలామందికి తెలియదు-రెసిడెన్సీకోఠిలో ఒక పెద్దబావిఉండెను-హైదరాబాదులో నీటికొట్టాయిలేనికాలములో ఈభావినీళ్ళు వాడలోనిజనులకు చాలాఉపకారిగాఉండెను-దానిని క్రీ. శ. ౧౮౦౫ లో కర్క్‌పాట్రిక్ అనే రెసిడెంటుకట్టించెను దాన్నికట్టించినకారణమేమంటే—అతనివద్ద ఒకరు రకసర్దారుబక్షీ పనిచేసేవాడు అనగా మిలిటరీసిపాయీలకు జీతాలిచ్చేవాడుండెను అతనియింటిలో [illegible] రెసిడెంటుపోవుచుండెను-బక్షీ [illegible] చక్కని చుక్కఉండెను- ఆమెఒకనాడు పర్దాసందులలోనుండి అందమైనయువక రెసిడెంటు తిలకించెను- తిలకించినవెంటనే పులకించెను- పులకించిన వెంటనే మన్మథుడు బాణాలు విడిచెను- ఆమెను పట్టరానిప్రేమను [illegible] వెంటనే రాయబారాలుజరిగెను- ఫలించేకపోయెను. తుదకు "మారెడంటిమా [illegible]" అనితానే ప్రియునివద్దకువెళ్లి తన [illegible] రెసిడెంటుగారున్ను ఆమెను మాటవరత్నాలమోహితుడై అంగీకరించెను- శుభముహూర్తమున వారికి పెండ్లిఅయినది ఆమెను రెసిడెంట్ బజేసాబ్ కోఠిలోనే ఒకరంగు మహల్ కట్టించెను-నిజాము గారతనికి నవాబుహష్మత్ జంగుబహాదర్ అనే బిరుదమిచ్చెను-ఆపేర హష్మత్‌గంజ్, రెసిడెన్సీప్రక్కననే యిప్పటికిన్ని ఉన్నది-ఖైరున్నీసాకు ఇద్దరుపిల్లలుపుట్టిరి- వారును పెద్దవారై ఇంగ్లాండులోనుండిపోయిరి-ఖైరున్నీసా [illegible] వృద్ధురాలై చనిపోయెను- ఆమెకు మొదటి బిడ్డపుట్టినప్పుడు ఆశుభజననజ్ఞాపకార్థమై బొమ్మలశిల్పముతో కూడిన బావినికట్టించెను-బహుకాలానంతరము ఆబావినిపూడ్చివేసిరి-కానిబొమ్మలబావిలేక పుత్లీబావుళీ (పుత్తలీవాపి) అను పేరు మాత్రము పూడిపోకుండా జనులలో ఆశ్లేషప్రచారమందు నిలిచిపోయింది ...

● హిందూ మతప్రచారము

అశోకునికాలములో హిందూమిషనరీలు (ఫాద్రీలు- మతప్రచారకులు) యవనదేశమందు అనగా గ్రీసుదేశమందు హిందూమతప్రచారము చేసిరన్న సంగతి చాలామందిరెరుగరు- వారుముఖ్యముగా ఈజిప్టు (మిశ్రదేశము) సైరీన్ (Cyrene) మాసిడోనియా (Macedonia) ఎపిరసు, సిరియా అను అయిదుయవనప్రాముఖ్యతగల దేశాలలో హిందూమతవ్యాప్తి చేసిరి-ఆ కాలగ్రీసుల హిందువులైరి ఒక గ్రీసుహిందువైతనపేరును "ధర్మరక్షిత" అని మార్చుకొనెను-అటుపైఅతనిని హిందూఫాద్రీలు అపరాంతకదేశములో హిందూప్రచారానికై నియోగించిరి- హేలియోడోరసు అను మరొకగ్రీకుహిందువైనది యిదివరకే తెలుపబడినది . .

● ౧౨౦౦౦

అల్లావుద్దీన్‌ఖిల్జీఅనేసుల్తాన్ ఢిల్లీలో రాజ్యంచేస్తూఉండినాడు- అదిమొగలాయిసుల్తానుల రాజ్యకాలప్రారంభదశ-అప్పటికిఅల్లావుద్దీన్‌ఖిల్జీ అత్యవైభవము చాలాపెరిగెను- అతని దేవిడీలో అతనిఅంగరంగభోగాలకు గానుగ ౧౨౦౦౦ మందినేవకులు ఏర్పాటైయుండిరి- దీన్నిబట్టి అతని వైభవము, అతనివిషయలోలుపత ఎట్టిదిగానుండెనో ఊహించుకొనవచ్చును ..

స్థానిక వార్తలు

ప్రభుత్వమువారు ౧౩౫౦ ఫసలీలో జరిగినఋణపరిష్కారసంఘాలపనినిగురించి యిట్లు తెలుపుచున్నారు-ఇంతవరకుజరిగిన పనినిచూస్తే క్రమక్రమంగా ఇదిఅభ్యుదయమున్న వారికి చాలాలాభకారిగాపరిణమించుచున్నది-ఇదిమూడవసంవత్సరము రాష్ట్రములో మొత్తము ౧౬ ఋణపరిష్కారసంఘాలు స్థాపింపబడినవి-సంవత్సరాదిలో ౯౬౪౨ కానుండి ౧౦ లక్షల [illegible] ఋణమునకు అవి పరిష్కారముకావలసియుండెను-౧౩౫౦ లో ౧౪౦౭ అర్జీలుఅందుకొన్నవి-వాటిఋణము ౭౨ లక్షల ౯ వేల రూ॥ ఈవిధంగా మొత్తము [illegible] లక్షల రూ॥ ఋణపరిష్కారము కావలసివచ్చెను- అందులో [illegible] కేసులలో [illegible] లక్షల రూ॥ అప్పుల పరిష్కారమయ్యెను- [illegible] కేసులలో ఉభయవర్గాలు రాజీపడలేదు- [illegible] కేసులలో ఋణపరిష్కారశాసనం ౧౮ వసూత్రం ప్రకారం ౧౦ లక్షల [illegible] వేలరూపాయీల మొత్తము [illegible] తగ్గించబడెను-అనగా నూటికి [illegible] రూ॥ ప్రకారం కొట్టివేయబడెను-౧౮ కేసులలో అప్పిచ్చినవారు లెక్కలను ప్రవేశపెట్టినందున [illegible] రూ॥ బాకీ చెల్లనేరదని కొట్టివేయబడెను- మొత్తముపై [illegible] లక్షల [illegible] వేల రూపాయీలపై పరిష్కారముచేయబడెను- అసలుఅప్పులు బాకీ నూటికి [illegible] రూ॥ ప్రకారం కొట్టివేయబడెను పరిష్కృతమైనబాకీలలో [illegible] లక్షల [illegible] వేల రూపాయీలు [illegible] ఇప్పించబడెను- [illegible] బాకీకిగాను భూములనుగిరవిపెట్టుకొని అనుభవించి అప్పుచెల్లించినట్లుపరిష్కృతమయ్యెను-ఈఅప్పు క్రింద [illegible] ఎకరాలభూమి [illegible] రూపాయిల పన్నుగలది తిరిగిభోగ్యముగా [illegible] మరియు [illegible] ఎకరాల భూమిని [illegible] అప్పు క్రిందగాను విక్రయము చేయించబడెను- [illegible] రూపాయిల పరిష్కృతమైనఅప్పులు సులభమైనకిస్తులతో చెల్లించుటకు ప్రోత్సాహము చేయబడెను

• •

ఈసంవత్సరము మహారాజు గారి స్కాలర్‌షిప్పులు విద్యార్థివేతనము- ఒక్కొక్కరికి నెలకు ౧౫ రూపాయిలప్రకారము ౧౭ మందికిచ్చెదరు- మధ్యతరగతి కుటుంబాలవారికొరకు- విద్యాశాఖ గోల్డెన్ ఉపాధ్యాయులయొక్కయు ఉపాధ్యాయురాండ్రయొక్కయు గుమాస్తాలయొక్కయు కుమారులు లేక బిడ్డలు ౧౩౫౧ ఫ॥ మెట్రికుపరీక్షయందు ఉత్తీర్ణులైన వారిలో ఉత్తమస్థానములోనున్నవారికి ఇయ్యబడును-

• •

నవాబు [illegible] బహద్దరుగారు సజంజంబహద్దరు కమిటీనుండి తనకర్తవ్యమునకు స్వస్తిచెప్పినారు-

కాక్కలకంగా హైదరాబాదుకు పెట్రోలురాలేదు-అందుచేత ప్రభుత్వమువారిట్లుశాసించుచున్నారు కొపనయందువారికి మోటారు ఒకటింటికి ఒకదినానికిఒకరూపుప్రకారం ఒకగాలను పెట్రోలుమాత్రమే ఇయ్యబడును-గాలను పెట్రోలు [illegible] రూ॥ ప్రకారం అమ్మబడును.

"బాలికల పాఠశాలలయొక్క పరిశీలకురాలగు శ్రీమతి మిస్-నందాగారు కొద్దికాలమునుండి అస్వస్థతగాయుండి పరలోకగతులైరి- వీరు నిగర్వ-శీలవలన లేక పాఠశాలలు వృద్ధిపొందినవి- బాలికలవిద్యకై ఎంతయో సహాయముచేసి యుండిరి-వీరుచనిపోవడము మాయొక్క దురదృష్టమని చెప్పవచ్చును- ఇట్టివిషాదకరమైన సంగతి వినిమేమెంతయోదుఃఖించుచు వీరిఆత్మకుపరమేశ్వరుడు శాంతికలిగించుగాకయని ప్రార్థించుచున్నాము అని గోల్కొండఆంధ్రబాలికా పాఠశాల వారు తీర్మానించిరి.

• • •

హైదరాబాదునగరంలో గోడలపై ఆక్షేపణీయమైనకరపత్రాలు అంటించిన నేరములో ఒకరిని పోలీసువారుపట్టుకొనియుండిరి-కానివారివిచారణలో అతనిపై ఏనేరము స్థిరపడనందున అతన్ని విడిచిపెట్టినారు-

•

సికింద్రాబాదుఇలాఖాలో సు-ఖు-న నిజాం గారిజన్మదినమునాడు [illegible] పాఠశాలలకు అన్నింటికిని సెలవుదినముగా [illegible] రెసిడెంటుగారు ఏర్పాటుచేసినారు-

• • •

ఆగామహమ్మదలీ బోధన్ తాలూక్దారుగారు వనపర్తి సంస్థానంతాలూక్దారుగా ఏర్పాటైనారు-వనపర్తిలో రెండవతాలూక్దారైన ఆబిదామహమ్మదుగారు పర్భనీకిమార్చబడినారు పర్భనీ-అవల్ తాలూక్దారగు [illegible] గారు బోధన్‌కు మార్చబడినారు-

• • •

హైదరాబాదు ప్రభుత్వమువారు నిజాంసాగరుక్రిందనున్న ౧౦౦౦ ఎకరాలభూమిని పూర్వం సిపాయిలుగాపనిచేసినవారికి ప్రత్యేకించి యున్నారు-మరియుదివ్యాంగులై జీవనోపాధిలేని వారికిన్ని ౨౦౦౦ ఎకరాల ప్రత్యేకించి యున్నారు-

•

మెట్రికులో తప్పిపోయిన విద్యార్థులు ౧౩౫౧ ౧౩౫౨ ఫసలీపరీక్షలలో రెండుమారులు కూర్చుండుటకు గాను ప్రభుత్వమువారు సెలవిచ్చినారు-

హైదరాబాదులో ఉన్నతపాఠశాల [illegible] ఇంతలో స్థాపింపనున్నారు-స్థాపనప్రారంభోత్సవము రాజబహద్దూరు వెంకటరామారెడ్డి బహద్దరుగారు చెయనున్నారు

—

జోధపూరు పరిస్థితులు

శ్రీ ప్రకాశగారి నివేదికపై మహాత్ముని వ్యాఖ్య

శ్రీపరికాశ్‌గారు జోధపూరుసంస్థానమున కువెళ్లి విచారణచేసి తనకు పంపిననివేదికనుగురించి "హరిజన్" పత్రికలో గాంధిమహాత్ముడిట్లు విమర్శించినాడు.

జోధపూరుసంస్థానములో శాంతిని నెలకొల్పుటకు అక్కడికివెళ్లి శక్తివంచనలేకుండపనిచేయవలెననియు, అక్కడిఅధికారులతో సంభాషించిన తరువాతను తెలిసికొనవలెననియు నేను శ్రీప్రకాశ్ గారి కోరియుంటిని-వారాప్రకారముచేసి తిరిగివచ్చినారు-వారు నాకొకనివేదికనుఇచ్చినారు దానిలో శ్రీప్రకాశ్ గారిట్లు వ్రాసినారు.

"ప్రజలనణచివేయుటకు అధికారులు ప్రజలమీదలాఠీలను చిత్తమువచ్చినట్లు ప్రయోగించినమాటనిజమేగాని అసంస్థానములోని పరిస్థితులకు చెందినవారిలో కొందరువాడినభాషకూడా చాలాపరుషముగా చేయున్నది

"పరిషత్తువారు అధికారులనుగురించి పరుషవాక్యములనుపయోగించ కుండయున్నచో యీసంస్థానములో బాధ్యతాయుతప్రభుత్వమేర్పడవలెననివారు కోరుటనుసభలలో ఉపన్యసించుటకును తమకేమియు అభ్యంతరములేదనియు ఈసంస్థానములోని జాగీరులపరిపాలనలో చాలఅక్రమాలుజరుగుచున్నమాట నిజమేగానివాటిని తొలగించి వాటిలో మంచివ్యవస్థ చేర్పరుచుటకు శాయప్రయత్నించుచునే యున్నామనియు, లాగీరుల (ఫ్యూడలు) పద్ధతిపోయిబాధ్యత [illegible] పద్ధతి యేర్పడవలెననియే అధికారులు తెలిపినారు

"రాజకీయసైనికుల [illegible] సంస్థానములోనికార్యకర్తలు [illegible] పనిచేయుటకు రాజకీయములో యెవరినిగాని అరెస్టుచేయరని [illegible]" అని శ్రీప్రకాశ్ గారు వ్రాసినారు.

శ్రీప్రకాశ్ గారు వ్రాసినరీతిగా యీసంస్థానములో అనుకూలపరిస్థితులు యేర్పడుటకు [illegible] శ్రీప్రకాశ్ గారినుండి [illegible]

బాలముకుందు గారిమరణమునకు చెరసాలలో తగినరీతిగా శ్రద్ధపోవుటక్కడ కొంతవరకు కారణమేగాని అధికారులుఅశ్రద్ధగాను అలక్ష్యముగాను నుపేంచుటమాత్రము దీనికికారణము కాదనియు, వారుశ్రద్ధగా సేవచేయుచున్నారనియు శ్రీప్రకాశ గారువ్రాసినారు- పరిస్థితులుచాలా అనుమానములుగానున్న వ్యాదీలలో కొంతమంది చనిపోవుచునేవుందురు. కనుకనైదులలో చనిపోయినవారందరిమరణములకును అధికారులే బాధ్యులనిమనముకూడదు- బాలముకుందు గారు చాలాప్రశంసనీయముగా సేవచేసినారని నాకు తెలిసినది- వీరికుటుంబముచాలపెద్దది- బాలముకుందుగారిభార్యకుదిక్కులకు నేను సామభూతిని తెలుపుచున్నాను- అసంస్థానములోనిప్రజలందరుకూడ యీకుటుంబమువారికధికముగా ధనసహాయమును చేయవలెననికోరుచున్నాను

దీనితోపాటుపంచిపెట్టబడిన ఒకకరపత్రమును శ్రీప్రకాశ్ గారు నాకుపంపినారు- దానిలోని భాషయెంతమాత్రము సత్యాగ్రహులుపయోగింపదగినది కాదు- ఈసంస్థానములో కార్యకర్తలు యిటువంటిపరుషవాక్యములను ఉపయోగించకూడదు- ఈసంస్థానములోపూర్తిగా శాంతిఏర్పడువరకు కష్టములైనను వర్కుడింబ [illegible] ప్రజా గారితో సంబంధమును కలిగియుండవలెను

సదాశివ భక్తసమాజము

(ఒ-డి-) [illegible]

శ్రీసదాశివభక్తసమాజమువారి సహాయార్థము [illegible] భారతవాక్యమునకు [illegible]

కలియుగభీమ

ప్రొ॥ లక్ష్మీనారాయణ నాయుడుగారు

జీర్ణదేవాలయోద్ధరణము

(ఒ-డి-)

మెదకజిల్లా అందోలు తాలూకాలోచేరిన జోగిపేటగ్రామానికి సమీపంలో కిచ్చన్నపల్లి అనుఅగ్రహారమున్నది. అక్కడపూర్వము కిచ్చన్నయను నాతడు శ్రీ వెంకటేశ్వరస్వామిదేవాలయమునుకట్టించి, అక్కడ పూజాదులనుఏర్పాటుచేసియుండెను ఇప్పుడు అప్పన్నకిరి ఆలయప్రాకారాదులు శిథిలములగుచున్నవి. ఆలయమును మరపు ఉద్ధరించుటకును, వచ్చేడియాత్రికులకు వసతి ధర్మశాలలోను ఏర్పాటుచేయుటకును శ్రీ అప్పలస్వామిఅనువారు కృషిచేయుచున్నారు-

ఇట్లుండగా టెర్రలవరల్డ్ చాంపియన్, కలియుగభీమ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ నాయుడు గారు అప్పలస్వామి గారివల్ల ఆదేవాలయస్థితిని విని, దానియుద్ధరణకును, యాత్రికులసౌకర్యాలకును సహాయపడెదమనిచెప్పి అందుకై తామ షహాకేవరు ఒక తేదిన బలప్రదర్శనము నుచేయుటకు నిశ్చయించినారు-రెండుస్తంభాలనుకట్టి గాకట్టిన ఇనుపగొలుసునుచేతితోత్రుద్దివెంపుట, తలపైఒకగొప్పరాతినిపెట్టుకొని సుత్తెతోపగలగొట్టించుకొనుట, పంటితో కారును నిలుపుటమున్నగు ప్రదర్శనాలను చేయగలరు- టిక్కెట్లఏర్పాటు మాగనుండి వారి [illegible] గలరు-వివరాలు శ్రీ అప్పలస్వామిగారివల్ల ఎఱుగవచ్చును-ఈప్రదర్శనంవల్ల వచ్చినధనము దేవాలయోద్ధరణమునకు వినియోగించబడును-

---

పరిశ్రమలలో పని తీర్చుటకుప్రభుత్వమువారు యీయుద్ధకాలంలోఏర్పాటుచేసినారు- [illegible] వరంగల్ జిల్లాలో [illegible]

భరతచట్టాల్భాగారు వరంగల్ వుకదవారమ [illegible] శ్రీ అక్కడచేరినవారితో [illegible]

జోషిగారి నిర్బంధము

"శ్రీ సర్ యశ్వంతరావుజోషిగారు హిందూ మహాసభ వారి కార్యదర్శులకు చార్జిగా ఉండిరి [illegible] శ్రీ జోషి గారిని [illegible] దేశరక్షణకును, వివిధమతములసఖ్యతకును గొప్ప సహాయముకలిగించును- అని సావర్కరుగారు సందేశము పంపిరని తెలియుచున్నది-

నెల్లూరుజిల్లా హిందూమహాసభ

నెల్లూరుజిల్లాహిందూమహాసభవారు హైదరాబాదుసంస్థానమందు ప్రథమ సత్యాగ్రహియని ఖ్యాతిగాంచిన శ్రీ సర్ యశ్వంతరావు జోషి గారిని హైదరాబాదుప్రభుత్వమువారు నిర్బంధించినందులకు మతియువారిని సాధారణఖైదీగ చూచుచున్నందులకు ప్రభుత్వమువారిచర్యను ఖండించుచున్నారు శ్రీ జోషిగారిని విడుదలగావింపవలెనని తీర్మానించినారు-

అకోలా హిందూమహాసభ

శ్రీ సర్ యశ్వంతరావుజోషిగారి సత్యాగ్రహదినము ఉత్సాహముగాను రాముపేటయందు మైదానమునందొక గొప్పసభ శ్రీపండిత ప్రకాశ నారాయణులవారిఅధ్యక్షతన జరుపబడెను- శ్రీజోషి గారిత్యాగము కార్యదీక్షలను గురించి ప్రశంసించుచు శ్రీవిశ్వనాథ్ అగర్వాలా, డా- హరిరామ, కొంచందు, గిరిధర్ లాల్, మొదలగువారు నిజాము ప్రభుత్వమువారి చర్యను ఖండించిరి- ఈసందర్భమున క్రింది తీర్మానము కూడ గావింపబడెను-

గర్భనిరోధిని

శ్రీలకు గర్భంరాకుండా వుండుటకు 1, 2 సంవత్సరములకురూ 5లు 3,4 సంవత్సరములకు రూ 10లు ఎప్పటికీ శాశ్వతంగాగర్భం రాకుండుటకు రూ 25 లు వి పి 0-8-0

నపుంసకతైలం

అంగము చిన్నదై నరములు బలహీనతకలిగి స్త్రీసంభోగమునకుయోగ్యతలేనివారికి యథాప్రకారము అంగములావు బలిష్ఠముకల్గి తృప్తికలుగుటకు స్త్రీ [illegible] 1సీసాకు10రు వి 0-8-0

బంగారు నపుంసక తైలము

యిది పైతైలముకంటె 10రెట్లు అధికముగా అప్పటికప్పుడు గుణముచూపును. అనేకమంది భార్యలుగలవారు ప్రతిదినము సంభోగించగల గొప్పశక్తిని గల్గించును యిందులో సోమము అసలుకేసరి కస్తూరి అంబరువిలువగలిగినవి కలియుటచే సీసా రు 25 వి పి 0-8-0

అనేకమంది మహారాజులుజాగీరుదార్లు నవాబులచేత ప్రసిద్ధిచెందిన అద్భుతతైలం- చిన్నతనములో ముష్టిమైథునం చేసినవారికిది అమృతమువలె పనిచేయును

మకరధ్వజ రసాయనము

[illegible] వీర్యముపల్చనై మూత్రములోపోవుట సంభోగశక్తి ఏమియులేక నిస్సత్తువ కాళ్ళు, నడుమునొప్పులు అలసటలేకుండుట మలబద్ధం రాత్రినిద్రపట్టనివారికిది మంచిపనిచేయును-ప్రతిదినం సంభోగించుటకు తగినశక్తి అంగనరములకు బలముగల్గించును 40 దినములకు రు 20 వి-పి- 0-8-0

సిద్ధమకరధ్వజ రసాయనం

ఇందులో పైమందుకంటె 3భాగములు హెచ్చుగా బంగారంభస్మం, అభ్రకం, వెండి,మంచిముత్యములభస్మ ముకలియుటచే 10 రెట్లు అధికగుణం కలిగినదగుటచే వీర్యము స్తంభనకలిగి ధాతుపుష్టి అంగబలము కల్గి ముసలివారుసహితం అనేకమంది తమభార్యలతో కామభోగము తృప్తికలుగునట్లు ప్రతిదినం అనుభవించుటయేగాక సంతానప్రాప్తి కల్గును 40 దినములమందు రు 40 వి-పి- 1-8 0

క్షయ-ఉబ్బసం

[illegible] పిల్లికూతలు రాత్రినిద్రపట్టనివారికి [illegible] టుగా 1రూపాయలోగనుటకు అద్భుతమైనదగ్గాంటి మందు 10రోజులకు 1సీసా 10 వి-పి- 0-8-0

జ్వరచింతామణి

[illegible] అన్నియు [illegible] గ్యారంటీ- 1సీసా రు 2 వి- పి- 0-8-0 [illegible]

డాక్టర్ రత్నంఅండ్ సన్సు మెడికల్ హాల్, 252 వి మంతుపేట, హైదరాబాదు(దక్కన్)

"శ్రీ సర్ యశ్వంతరావుజోషిగారిని [illegible] శ్రీసర్ యశ్వంతరావుజోషిగారిని [illegible] శ్రీ [illegible] రామచంద్రరావు గారు [illegible]

హైదరాబాదుబజారుధరలు

౬-౧౧-౧౯౫౧ఫసలి

బియ్యము	[illegible]
కందిపప్పు	[illegible]
పెసలు	[illegible]
నూనె	[illegible]
బెల్లము	[illegible]
పంచదార	[illegible]
మిరపకాయలు	[illegible]
ఉల్లిగడ్డ	[illegible]
చింతపండు	[illegible]
వెండి	[illegible]
బంగారము	[illegible]

[illegible] ధరలు [illegible]

డీసెల్ ఆయిల్‌కు బదులు వేరుసెనగనూనె

మదరాసునుండి వెడలు హిందూ పత్రిక యొక్క ఆదివారపుటేడిషన్ సంచికలో జాబుల శీర్షిక క్రింద చిత్తూరుజిల్లాలోని వాయల్పాడునుండి సి. యస్. ఆర్. తిమ్మారెడ్డిగారు వ్రాసిన ఈ క్రింది వార్త ప్రకటితమైనది —

ఇప్పుడు డీసెల్ ఆయిలు ఎక్కువగా ఇంగళ్ళలో దొరకుటలేదు. అందువల్ల వేర్లగిర్నిల ఇంజనీరులు, పొలాలకు నీరు తోడుటకై యింజనులను వాడుచుండు రైతులును చిక్కుపడుచున్నారు. కొందరు రైతులు అనుభవముమీద రెండుపాళ్లు వేరుసెనగనూనె ఒక పాలు కిరసనాయిలు కలిపిన డీసెల్ ఆయిల్‌కు బదులుగా వాడవచ్చునని కనుగొనినారు. ఈమిశ్రణములో ఎట్టి చెడుఫలితములు గానికలుగకుండ పెద్దయింజనులును చిన్నయింజనులును కూడ అడుగంటు జాగ్రత్తవహించదగిన విషయము కొంతటి గలదు. అది ఏమనగ ఈమిశ్రణమును ఉపయోగించునపుడు యింజనును స్టవుతో వేడెక్కించిన తర్వాత యింజనును ప్రారంభించవలెను. ఇక వ్యాపికేటింగ్ ఆయిలుగా ౧౪పాళ్లు ఆముదము ౧పాలు వేరుసెనగనూనె కలిపివాడుచున్నారు

సేనలకు ఆహారము

ఇప్పుడు భారతీయసేనలకు భారతీయ ఆహారపదార్థములు ఈదేశంలో సేనలందరియుండునట్లు రక్షితములై పంపబడుచున్నవి. జొన్నను డబ్బాలలో వాచియుండుట, పండ్లను ఎండించుట కూరగాయలను జాగ్రత్తచేయుట ఉల్లగడ్డలనుంచి నీరు తీసివేయుట, కోడిపిల్లల సారముతీయుట ఇదంతయు భారతదేశంలో జరుగుచున్నది. ఈ ఆహారము సైనికులకు ఒసగబడుచున్నది. భారతదేశంలో ఇప్పుడు ౪౦౦౦టన్నుల ఎండుపండ్లు ౩౦౦మొదలు ౪౦౦టన్నుల న్ను టిను డబ్బాలలో జాగ్

బ్రిటిషువారి రహస్యాయుధము

బ్రిటిషువారి రహస్యపత్రికనుండి క్రొత్తగాతోలించబడిన అధునికాయుధము పేరు స్టెన్ మెషీన్ కార్బైన్ లేక మెషిన్‌గన్ దాని ఉత్పత్తిపుడు వారానికి కొన్నివేలటన్నులవరకు హెచ్చినది. బ్రిటనులో కనుగొన్న ఆయుధములలో ఇంతవరకు ఇంతకంటె చవకది లేదు. దానిఉత్పత్తికి ఎక్కువకాలము పట్టదు. ఇదివరకు ఉంటుండిన ధామ్సన్ సబ్ మెషిన్‌గన్ కంటె దాని ఉత్పత్తి తొందరగా జరుగుచుండెను.

ఈ స్టెన్‌తుపాకిని మూడుభాగాలుచేసి యుద్ధ వేషములో జేబులో పెట్టుకొనిపోవచ్చును.

అని పారాషూట్ సేనలకు ఎక్కువ ఉపయోగము దీనిలో జర్మనుల, ఇటాలీయుల మందును వాడవచ్చును. అందువల్ల ఇది జర్మనులాక్రమించియున్న ప్రదేశములలోనివారికి లభించినచో వారలకు మందుసంపాదించుట కష్టముకాదు. దీనిని ఇదివరకే ఉపయోగించి రక్షించియున్నారు. దీనిలో మొత్తము ౪౫ భాగాలున్నవి. అందువల్ల ఏచిన్న గ్యారేజిలోనైనను దీనిని తయారుచేయవచ్చును. ఇప్పుడు అనేకమైన గ్యారేజీలలో ఇవి తయారుచేయబడుచున్నది.

త్తచేసినవి దొరకగలవు. నిరుటి ఉత్పత్తి అలుగడ్డ ఉత్పత్తి ౨౫౦౦౦టన్నులకు హెచ్చించబడినది. ౬౦౦౦టన్నుల రొట్టెలు ౧౦౦౦టన్నుల జాగ్రత్తచేసిన కూరగాయలు ౫౦౦౦టన్నుల గోధుమ పిండి ౨౫౦౦టన్నుల మార్గరీను ఇండియాలో దొరకును.

సరిహద్దు గాంధిగారి ప్రబోధము

సరిహద్దు గాంధియనబడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు చర్సద్దాసమీపంలో కాంగ్రెసువద్ద "ఖుదాయి ఖిద్మత్‌గార్" వారలసభలో ఉపన్యసించుచు బ్రిటిషుప్రభుత్వము భారతీయులనువిశ్వసించనందుకు ఆక్షేపణ తెలిపిరి.

వారిట్లుపన్యసించిరి,

"ఇన్ క్విలాబ్ వచ్చుచున్నది. అది యొక గొప్పప్రవాహమువంటిది. దానిముందు అన్నియు కొట్టుకొనిపోగలవు. ఫలిత మెట్టిదను ముందుగా చెప్పజాలను. కాని స్వాతంత్ర్యాభిమానము మీ హృదయములోనున్నచో, మీ పనులందేశము యొక్క ఆశయమును సాధించునదిగా నుండవలెను. కొత్త టోపీలను రమ్యములైన వాగ్దానములను చేయుచున్నారు. ఇదివింతగానున్నది. మనము మనఆదర్శమును, కార్యక్రమమును మరచిపోవునంత మోసపోగలమా! సామ్రాజ్య మనుకారము గల ఏ రాజ్యమునందు గాని మనకు విశ్వాసము లేదు. భారతీయులందరును కలిసి పనిచేసినగాని స్వాతంత్ర్యము రాదనియున మెరుగుదుము. భారతదేశమంతటను జనులు తమకు ఆవసరములను తామే పరిపూర్తి చేసికొనువిషయమునను, ఆత్మరక్షణ విషయమునను శ్రద్ధవహించవలెను. వివాదములనందరును వదలుకొని రాబోవు అన్నింటిని సన్నిద్ధులు కావలెను. ప్రతిగ్రామములోను పట్టణంలోను శాంతిసంఘములేర్పడి శాంతముగా నిర్మాణ కార్యములను సాధించవలెను.

కామన్సుసభలో ఒకచిత్రము

బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో ఇండియానుగురించిన చర్చ జరుగుచుండినప్పుడు ఒక చిత్రము జరిగినది. ఇదివరలో ఇండియాప్రభుత్వము ద అర్థిక శాఖమంత్రిగానుండిపోయిన సర్ జేమ్సు గ్రిగ్గుగారిప్పుడు బ్రిటిషు ప్రభుత్వములో యుద్ధమంత్రిగనున్నారు. డైల్ కాంబర్లను విమానాలను గురించి వేసినప్రశ్నలకు ఉత్తరము గ్రిగ్గుగారిస్తూ కొంద రుపార్లమెంటుసభ్యులకు కోపమువచ్చెను. గ్రిగ్గుగారు తాను ఢిల్లీలో శాసనసభయందుడినట్లే సమాధానము చెప్పకుండ తప్పించుకొనుటవల్ల కామన్సుసభనే ఖండనచేసినట్లుగా సభ్యులకు తోచినది. సభ్యులు గ్రిగ్గుగారిని దాగుకొనవలదని కామన్సు అధ్యక్షులవారు అందుకై అడ్డుపడగా సభ్యులకు కోపమువచ్చి గ్రిగ్గుగారి వర్తనమునకు ఆక్షేపణ తెలిపిరి. అధ్యక్షులవారు గ్రిగ్గుగారి సమాధానములు తృప్తికరముగ నుండకపోవచ్చుగాని సమాధానమైతే వారిచ్చినారని చెప్పిరి. ఈ సమాచారమును మదరాసుదగు "హిందూ" పత్రికకు దాని లండనువిలేఖరి తంతివార్తరూపమున వ్రాసిపంపినాడు.

రూజ్వెల్టుకు వైస్రాయి సందేశము


అమెరికా స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారికి భారతదేశ ప్రతినిధిగ వైస్రాయిగారు ఈ క్రిందిఅభివందనసందేశమును పంపినారు.

"అధ్యక్షవర్యా, గొప్పదినమునిరిగినట్టి ఈ చారిత్రకవార్షికదినమున మనసమానమైన నాగరికత ప్రకారమును ముఖ్యముగనెంచుచున్న అన్నిటికొరకై కలిసి పోరాడుచున్న సమయములో భారతదేశ ప్రభుత్వ రాజ్యాధిపతుల పక్షమునను ప్రజల పక్షమునను మీకు అభివందనసందేశము నంపుచున్నాను.

"సోయిన కొద్ది నెలలలో భారతదేశానికి వచ్చిన ఎంతోమంది అమెరికనులకు స్వాగతమిచ్చుటయు నాకు ఆనంద గర్వకారణమైనది. మీప్రతినిధులకును మాప్రతినిధులకును ఎంతో విజమైనపరస్పర సమాధాన వైఖరియున్నది. మనము అంతకంతకు ఎక్కువగా సహకారము చేసికొనుచు ప్రయత్నములను చేయుచుండుటయేగాక మా పోరాడుచున్న సైనికులతోను మనయితరమిత్రులతోను కలిసిపనిచేయుచున్నాము. అందువల్ల సంయుక్తరాష్ట్రము సముద్రాధిపత్యమును, ఆకాశాధిపత్యమును పొంది, దురాక్రమణ చేయుదుష్టజాతుల నిప్పుడు కొద్దికాలము స్వాతంత్ర్యశబ్దమే లేకుండ చేయబడినదేశాలనుండి దూరముగా తరిమివేయు రోజు రాగలదని నమ్మకతో నున్నాము"

అమెరికావారి యుద్ధపు ఖర్చు

౧౯౪౨ జూను ౩౦వతేదితో అంతమగు సంవత్సరంలో అమెరికా ఖర్చు ౩౨౦౫౦ కోట్ల డాలర్లు మొదటి ప్రపంచమహాసంగ్రామానికి పట్టిన ఖర్చు కంటె ఇది ఎక్కువ. ౨౬౦౦౦ డాలర్లు సేనగా యుద్ధపు అవసరాలకై ఖర్చుచేయబడినవి. ఇక ముందురాబోవుసంవత్సరంలో ఇంతకు రెండురెట్లు ఖర్చుచేయబడగలదు



యుద్ధము యెడ భారత దేశ వైఖరి

పట్టాభిగారి అభిప్రాయము

మదరాసునగరములో జూలై 6వ తేదిన "యునైటెడ్ ప్రెస్సు" అనువార్తసంస్థయొక్క ప్రతినిధి డాక్టర్ పట్టాభిసీతారామయ్యగారినిదర్శించి యుద్ధముయెడభారతదేశవైఖరినిగూర్చి ప్రశ్నించగా డాక్టరుగారుఇట్లుచెప్పినారు;—

భారతదేశము స్వతంత్రమైనచో, సామ్రాజ్యవ్యవస్థ అదృశ్యమగును. సామ్రాజ్యవ్యవస్థ అదృశ్యమైనపుడు సామ్రాజ్యముగలవానికిని ఫాసిస్టుకునుగల వివాదకారణమే, అనగా భారతదేశము తొలగిపడగును. అపుడు యుద్ధముఅంతమగును. లేదా దాని హద్దుమట్టములో నుండి యూరపుఖండమువరకే నుండగలదు."

ఇపుడుభారతదేశములో ఏర్పడియున్నట్టి ప్రతిష్టంభనమునుఅంతముచేయుటకు ఈసారి ప్రయత్నము భారతీయనాయకులు చేయదగినదని బ్రిటిషు రాజకీయ నాయకులు చెప్పినమాటలకు డాక్టరు పట్టాభిగారిట్లు సమాధానమొసగిరి.—

"అది అన్యాయము. అదిభారతదేశపుపనికాదు భారతదేశం సాహాయ్యమును సంపాదించుట బ్రిటనుయొక్క అవసరముఅయినపుడు, బ్రిటనే ఒకమాట తేల్చుకొని దానిపద్ధతిని మార్చుకొనవలెనుగాని సర్ స్టాఫర్డుక్రిప్సువంటి వారలను బ్రిటిషుప్రతినిధులనుగాపంపిన లాభములేదు. ఇపుడు ఆటచూడగా బ్రిటను అమెరికాలకూటములో భారతదేశము సిండరెల్లావలె పనిచేయుచుండవలెననుటగానున్నది. మేముఅమెరికాకు ఇచ్చెడి కలహా ప్రమీలాలేదా. అమెరికా ఇచ్చేదిదేనినిగాని మేము గ్రహింపము"

క్రిప్సుగారితో రాయబారములు అపజయమందుటకు హింసాహింసలనుగురించిన ఆదర్శము కారణముకాదనియు దేశరక్షణసమస్యనుగురించిన భిన్నాభిప్రాయములే కారణమనియు పట్టాభిగారుచెప్పిరి—గాంధిగారు ఏప్రిలు 14వ తేదిన ఢిల్లీవదలిపోవుటకుముందు గాని ఆటుతరువాతగాని రాయబారములలో జోక్యము కలిగించుకొనలేదని పట్టాభిగారనిరి—

రానున్నశత్రువు నెదిరించుటకై ఏవిధమునగాని హిందూముసల్మానుల ఐకమత్యమును సాధించవలెనను మాటవిషయమున పట్టాభిగారు తమ అభిప్రాయమును తెల్పుచు, ఏవిధానమైననేమి ఐకమత్యముకావలెనను వాదము సమర్థనీయముకాదు. న్యాయమైనషరతులకై ఐకమత్యముసాధించుటకొఱకు యత్నించవలెను. జాతీయనాయకులును సేనయు సమానాశయము గలిగియున్నామనుకొనగల్గినసేగాని యుద్ధమును ప్రజలయుద్ధమన వీలులేదు- సేన మూడవపక్షముయెడ భక్తిగలిగియున్నంతకాలము, అది జాతీయసమరసాధనముకాజాలదు. మూడవపక్షము ఒకటిఉండునంతకాలము పరస్పరము కలహించుకొనుచున్న తెగలకు ఐకమత్యము కుదరజాలదు, అందుకే గాంధిమహాత్ముడు బ్రిటిషువారినిభారతదేశము వదలిపొమ్మనెను, అనగా వారలు భారతదేశ పరిపాలనము వదలుకొనవలెననిరి.

ముస్లింలీగు భారతదేశము పాకిస్థానును సాధించినవెనుక భారతదేశము వెలుపలనుండు ఇస్లామీయదేశాలతోకలిసి ఫెడరేషను కాదలచుచున్నదనుమాటకు పట్టాభిగారిచ్చిన సమాధానమేమనగా, మొదట ముస్లింలీగువారు బ్రిటిషువారినుండి విడిపోయి స్వతంత్రులుకావలెనుగదాయనిరి. కానిసలు. స్వతంత్రులు ఎట్లు కలియగలరనిరి.

దేశముమీదికివచ్చెడి శత్రువుతో అహింసగా సహాయనిరాకరణము చేయుటనుగూర్చి కాంగ్రెసుకార్యసమితిగావించిన తీర్మానమునువివరించుచు పట్టాభిగారిట్లుచెప్పిరి: "భారతదేశభూమిపై బ్రిటిషువారును జపానీయులును పోరాడుచున్నచో సహాయనిరాకరణపద్ధతికి అవకాశమేలేదు. జపానీయులులేనిచో సమస్యయేలేదు- జపానీయులున్నచోమేము బ్రిటిషువారినిచేసినవిధమున

సి. వి. రామనుగారి ప్రఖ్యాత పరిశోధనలు

అమెరికాపత్రికలో ప్రశంస

సుప్రసిద్ధభారతీయసైంటిస్టు సర్ - సి- వి- రామనుగారుప్రపంచములో శాస్త్ర పరిశోధనలోకలుగజేసినఅపారమైన అభివృద్ధిని ప్రశంసించుచు జూలైగలవతేదిన వెడలిన సైంటిఫికు అమెరికనుఅనుపత్రికలో ప్రధానవ్యాసములో యిట్లు వ్రాయబడినది.

"రామనుగారికిగల గొప్పమేధాశక్తిని అన్నిదేశాలవారునుయిదివరకే బాగుగాతెలుసుకొనిగలిగినారు- రామనుగారికినవయౌవనదశలో సైంటిఫికు పరిశోధనలలో అధికోత్సాహము ప్రారంభమైనది- వీరికుటుంబమువారు గొప్ప ధనవంతులుకారు- రామనుగారుస్వయంకృషివల్లనే ఉన్నతవిద్యనభ్యసించినారు- ఇతరులసహాయములేకుండనే వీరు కొన్నిటపరిశోధనలను ప్రారంభించినారు- ౧౯౨౮లో రామనుగారు "రామన్ రేడియేషను"అని యిప్పుడు పిలువబడుచున్న సూత్రాలనుకనిపెట్టినారు- అందునిమిత్తమే రామనుగారికి నోబెల్ బహుమానములభించినది. అప్పుడేవీరికీర్తి అన్నిదేశాలలోను వ్యాపించినది- ఇండియాలోఉన్నపరిశోధనాలయము అన్నిటిలోను బెంగుళూరిలోని సైంటిఫిక్ యిన్‌స్టిట్యూటు మిక్కిలిశ్రేష్ఠమైనది- దీనికిరామనుగారిని డైరెక్టరుగానియమించినారు- ఇప్పుడురామన్‌గారు మదరాసు విశ్వవిద్యాలయములో పనిచేయుచున్నారు.

రామన్ రేడియేషన్‌వల్ల ఫిజిక్సులోను కెమిస్ట్రీలోను అనేకసమస్యలకు సంబంధించిన సైంటిఫికువిషయములో చాలానూతనాంశములు వెల్లడిఆయినవి- వీటినిగురించిఅనేకులెందరో వ్యాసాలవ్రాసినారు- ఇప్పుడుఇండియాలోమిక్కిలిహెచ్చుమంది అధికమైనఉత్సాహముతో సైంటిఫికువిషయముల నభ్యసించుచున్నారు. వీరుపరిశోధనలనుకూడా జరుపుచున్నారు- ఈ ఉత్సాహమువీరికందరికినికలుగుటకు మార్గదర్శకులైనవారు రామనుగారే- తనప్రయత్నములవల్ల రామనుగారువీరికిచాల ప్రోత్సాహమును కలిగించుచున్నారు- దానినిస్థిరపరచుచున్నారు. తమ జీవితమునుసైంటిఫికుపరిశోధనలలోనే గడుపుటకు రామనుగారునిశ్చయించినారు. వీరిపరిశోధనలుచాల ప్రశంసనీయము గాను స్వతంత్రయుతమైనవిగానువున్నవి. అందువల్లవీరికీర్తిప్రపంచములో అన్ని దేశాలలోనుకూడావ్యాపించినది- రామనుగారికిగంభీరోపన్యాసములవల్ల సైన్సుమీద ప్రజలకందరికినిఆదరముమిక్కిలి అధికమైనది- సైంటిఫికుఅడ్మినిస్ట్రేటరుగాఉండి రామన్‌గారుచాలాగొప్పసేవచేసినారు- పరిశోధనలకుచాలా అనేకాలసౌకర్యాలను కలుగజేసినారు- సైంటిఫిక పాఠశాలల నేర్పరిచినారు. సైంటిఫికుపత్రికలనుప్రారంభించిప్రశంసనీయముగా వాటిని ప్రకటించుచున్నారు- ముఖ్యముగారామన్‌గారివల్లనే ఇండియాలోసైన్సుకు చాలాఅభివృద్ధికలిగినది.

చేసెదము, కానిఅంతకంటె శీఘ్రముగాను కొద్దికాలములోను చేయగలము"

విశ్వనాధదాసుగారి అరెస్టునుగురించి పట్టాభిగారుఇట్లుచెప్పి :

"విశ్వనాధదాసుగారు వేగలేనిశత్రువనియు, అతని అడ్డురాకుండచేయుట అవసరమయ్యెననియు, అందుకై భారతదేశరక్షణ నియమావళి ఆశ్రయించబడినదనియు ఇందువల్ల తేలుచున్నది. కాని వారలు జాతీయోద్యమమును ఎంత బలముతో అణచివేయజూచుచున్నారో అంతకు పదిరెట్లుబలముతో అదివారల తలమీదనే పడగలదు.

జోధపూరు పరిస్థితినిగురించి పట్టాభిగారిట్లుచెప్పిరి. "భారతదేశ సంస్థానాలన్నిటిలోను పరిస్థితి మేఘాచ్ఛన్నాకాశమువలెనున్నది. దక్షిణమునగాని ఉత్తరమునగాని నాటిత్రశయు కనిపించుటలేదు పరిస్థితులు మంచిదశకువచ్చుటకు ముందు చెడవలసియుండునేమో! కాని ఒక్కొక్క కఠినచర్యను మరలమరల చేయుచున్నంతకాలము బాధ్యతాయుతప్రభుత్వమును సాధించవలెననే ప్రజల మనోనిశ్చయము, దృఢతరమగుచుండగలదు. యుద్ధాంతమున సంస్థానములలో అపూర్వబలముతో జాతీయోద్యమము పునర్విజృంభించగలదు."

గోలకొండ గ్రంథాలయము

సైతాన్ జవాబు

గ్రంథకర్త అగ్నిహోత్రుడు పుటలు 320 వెల ౧అణాలు. దొరుకుచోటు: "చిత్రాంగి కార్యాలయం, ౧౩ అండర్సన్ వీధి, మదరాసు"

ఇది చిన్న పైనాటకాలాటుంచిగ్రంథం. జపాను కొరియాను మంచూరియానాగెలచిన తొసఏథానం, అందుఅవలంబించేదురాగ్రతంత్రంజనులపై పి.వి.డి. నిగరాని, జనులుమాతృభాషలనుసర్వనాశనం చేసిజపానీభాషను వారిపైబలవంతంగా మోపడం జనులకు వాక్స్వాతంత్ర్యం పత్రికస్వాతంత్ర్యం లేకపోవడం స్త్రీలను చెరచడం, ఊర్లనుతగులబెట్టడం, నోరెత్తితే మొత్తడం ఇవన్నీ సినిమాలో ప్రదర్శించునట్లుగా వర్ణించినారు- స్వాతంత్ర్యం కోలుపోయిన దేశాలగతి యెట్లు యుంటుందో ఇందుప్రతిబింబితమైంది. జపాను నిజంగాసైతాను అనిపించే విధంగా ఇందునిరూపించారు.

హైదరాబాదు స్ట్రగల్

Hyderabad struggle

ఇంగ్లీషుగ్రంథము. గ్రంథకర్త అబ్దుస్‌సలాం గారు పుటలు౧౫౬. వెల రూ౧. దొరుకుస్థలము షేక్ అబుస్‌సలాం, ౨౩, ఘోఘాస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి

ఈగ్రంథబాహ్యస్వరూపము చాలాఆకర్షణీయం, అచ్చుఅందము-విషయము హైదరాబాదు ప్రభుత్వానుకూలము. నత్యాగ్రహ కార్యవిమర్శనయుక్తము. ఖండనఇందున్నది- ఇదొకప్రచారకగ్రంథముగా పనికివచ్చును- ఆదృష్టితో ఇదిబాగున్నది, ఇతరదృష్టిలోనైతే అభిప్రాయభేదముల కవకాశమిచ్చుచున్నది. మాకీగ్రంథాన్ని పంపించినగ్రంథకర్తగారికి కృతజ్ఞులము

భారతదేశస్వాతంత్ర్యమునకులొందర

జవహర్లాలుగారి హెచ్చరిక

పండిత జవహర్లాలుగారు రక్సూరులో పండిత్ సురాజ్ బాలి పాండేగారిఅధ్యక్షతకింద 3వ తేదినజరిగిన బహిరంగసభలో ఉపన్యసించుచు నిట్లుచెప్పిరి:—

"మేము జర్మనులుగాని జపానీయులుగాని భారతదేశానికి రావలెనని కోరుచుంటలేదు- మేము సాయుధులముగకైనను వారలతోపోరాడగలము- బ్రిటిషువారివలెనే జపానీయులను భారతదేశానికి స్వాతంత్ర్యమునొసగెదమని తియ్యని మాటలను బ్రాడ్‌కాస్టు చేయుచుందురు- కాని నిజమే మనవారలలో నెత్తిమీదికివచ్చినచోగాని ఎవరుగాని భారతదేశానికి స్వాతంత్ర్యమునీయుటచుటలేదు- పరిస్థితి రోజురోజుకు హెచ్చగుచున్నది- జర్మనులు ఈజిప్టులో ప్రవేశించినారు. జపానీయులు భారతదేశపు సరిహద్దువద్ద చేరియున్నారు- బ్రిటిషువారు స్వయంగా కావలెననిచ్చినటువంటి తెచ్చిపెట్టుకొనుచున్నారు- వారలు భారతదేశమునకును ప్రపంచములో దాస్యబద్ధములయిన ఇతరదేశాలకును స్వాతంత్ర్యమునొసగుటకునిశ్చయము చేసికొననిచోగాని వారలకష్టాలకు అంతముండదు.

"గాంధిమహాత్ముడు స్వాతంత్ర్య సాధనకై సత్యాగ్రహమును ప్రారంభించనున్నాడు- లేదా మరొకపద్ధతి నాలోచించుచున్నాడు- అందరును దానికి సిద్ధముగానుండవలెను-

"యుద్ధానంతరము ఏమిజరుగునో ఎవరును చెప్పజాలరు- భారతీయులందాస్యములో నున్నంతకాలము వారలు తమదేశమును రక్షించుకొనజాలరు- అందుకే గాంధిమహాత్ముడు బ్రిటిషుప్రభుత్వాన్ని భారతదేశరక్షణమును భారతీయులకు వదలిపెట్టి వెళ్లిపొమ్మనుచున్నాడు-

"మనము చాలాకాలము వేచియుంటిమి- ఇంకొకసంవత్సరమో రెండేండ్లో వేచియుండెడివారలమే- కానియుద్ధమువచ్చినందువల్ల ఇంకఎక్కువకాలమువేచియుండలేము.. భారతదేశమునకు రోజురోజుకు అవమానిమారుచుండుట మాచుచుంటిమి దానివల్ల ఆపద్గ్రములు కలుగును- కాబట్టి ముందు భారతదేశమును స్వతంత్ర్యము జేసినచో జపానువారితోగాని లేక ఈదేశంమీదికివచ్చెడు శత్రువుతోగాని పోరాడుటకు ధర్మమున్నది

"భారతదేశమునుజయించుట జపానీయులకు సులువుకాదు చైనా భారతదేశముకంటె పెద్దదేశము. అదిపోయినఆయిదేండ్లు గాజపానీయులతో ప్రతిఘటించుచున్నది. చైనీయులింతవరకు పరాజితులుకాలేదు మనము స్వతంత్రులముగనున్నచో మనముకూడ ఏశత్రువునుగాని ఎదిరించవచ్చును. మనకేమి జరుగుతున్నదిచెప్పజాలను. కాని ప్రపంచముకష్టదశలోనున్నది. మనముధైర్యమును వదిలిపెట్టినచో మనముఒక్కొక్కరుకట్టుపెట్టుకుంటిన దేశాన్ని రక్షించుకొనలేము. దేశరక్షణకు స్వాతంత్ర్యముకొరకును వేరువేరు తెగలును సంస్థలునుకలిసి ఐకమత్యముతో పనిచేయునుగాక,

చందా వివరాలు
సం॥రము చందా ౭ హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, ౩-౧౦-౦ ,,
బ్రిటిష్ ఇండియాలో సం॥ చందా ౬ కల్దారు
విడిప్రతి ౦-౧-౨
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 19 | *Published on every Monday and Thursday — Hyderabad Dn.* | **9—7—1942**

నాగపూరులో! నెహ్రూ గారి ప్రబోధము

నాగపూర్, జూలై ౪

"భారతీయులు ఈ సమయములో బానిసలా ఉన్నవారు కొట్టి చైనాకు సహాయము చేయుటకు రాజాలరు-ఇండియాకు స్వాతంత్ర్యం లభిస్తే కలదు చైనాకు ఈ దేశము సహాయము చేయజాలదు" అని పండిత జవహర్లాల్ నెహ్రూ గారు నేటి ఉదయమున నాగపూరులో కాంగ్రెసు కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగసభలో చెప్పిరి.

వారింకను ఇట్లు చెప్పిరి:

"బ్రిటిషు స్వాతంత్ర్యమునకును, ప్రజాస్వామ్యము కొరకును పోరాడుచున్నామనుచున్నది-కాని బ్రిటిష్ సామ్రాజ్యములోని ప్రజలకు ఇవ్వ [illegible] ఫలితముగా భారతీయులలో బ్రిటిషు ప్రభుత్వము యెడ విరోధము, ద్వేషము పెరుగుచున్నది. మలయా, బర్మాలు అంత త్వరగా పడిపోవుటకు ఇదే కారణము-ఇండియాకు స్వాతంత్ర్యము లభించినచో చైనా ప్రజలు చూపుచున్న [illegible] తో భారతీయులు కూడ పోరాడగలరు- [illegible] దేశప్రజల సహకారము అవసరము. ఇండియాలోని నేటి ప్రభుత్వము అసహాకారము సంపాదించ గలుగలేదు-

శాంతి సమయములో చేసినట్లు ఇండియా ప్రభుత్వము ప్రజలలో [illegible] చల్లుచున్నది- [illegible] ఇది స్పష్టపడినది-కాంగ్రెసు [illegible] ప్రభుత్వము [illegible] ప్రభుత్వ [illegible] ఇట్లు [illegible]

కాని ప్రపంచ సంఘటనలు వేగముగా జరుగుచున్నవి-వాటితో ఇండియా [illegible] ఇండియా రక్షణకు చైనా సహాయానికి బ్రిటిషు సేనలు ఇండియాలో [illegible] బ్రిటిష్ వారు [illegible] భారతీయులు [illegible] ప్రభుత్వము స్థాపించి, దురాక్రమణను ఎదుర్కొనుటకును, చైనాకు సహాయము చేయుటకును తగిన విధానము నిర్ణయించగలరు-

జిన్నా గారి దృష్టి యింకను బ్రిటిషు ప్రభుత్వము మీదనే ఉండుట దురదృష్టకరము- [illegible] బ్రిటిష్ ప్రభుత్వము [illegible] స్వాతంత్ర్యము కొరకు, ప్రపంచ క్షేమము కొరకు, మన ప్రస్తుత కర్తవ్యమును నిర్ణయించుకొనవలె [illegible] మార్పులు జరుగుచున్న ఈ ప్రపంచములో ఇండియా ఎడముగా [illegible] గొప్పగొప్ప త్యాగాలకు సిద్ధపడవలెను."

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వైఖరి

బొంబాయి [illegible], కాంగ్రెసు సోషలిస్టు పార్టీ నాయకులగు యూసుఫ్ మెహరలీ గారు జూలై ౬ తేదీన మదరాసులో పత్రికా ప్రతినిధులు ప్రశ్నలకు జవాబులిచ్చుచు, "కాంగ్రెసు సోషలిస్టులెల్లప్పుడును ముందు కాంగ్రెసు వారలుగా నుండిరి. కాంగ్రెసు మహాసభ సంస్థ [illegible] వారలు [illegible] కాంగ్రెసు ప్రారంభించిన ఏ ప్రజోద్యమమునకు గాని సహకారము చేయక పోయినది లేదు: కాంగ్రెసు మహాసభ [illegible] సోషలిస్టులు [illegible] అని చెప్పిరి-

నెహ్రూగారితో బ్రిటిషు ప్రభుత్వాధికారి సంభాషణ

బ్రిటిషు ప్రభుత్వపు ప్రముఖాధికారి [illegible] ఇప్పుడు [illegible] లోనున్నారు- [illegible] నెహ్రూగారితో దీర్ఘకాలము సంభాషించిరి- [illegible] తెలియదు గాని రాజకీయ సంభాషణ [illegible] కనిపించుచున్నది-

— హిందు"

చైనా యుద్ధ పంచమ వార్షికము

చర్చిలుగారి ప్రత్యేక సందేశము

జపానును ప్రతిఘటించుచు చైనా జరుపుచున్న యుద్ధముయొక్క పంచమ వార్షిక దినమున సంయుక్త జాతుల నాయకులు ప్రఖ్యాత పౌరులు, పంపిన సందేశములు చదివింపబడినవి- చర్చిలుగారు చైనా ప్రజలకు ప్రత్యేక సందేశము పంపిరి- అందులో ఇట్లు చెప్పిరి:—

నేటికి సరిగా అయిదు సంవత్సరముల క్రింద జపాను మీ దేశముపై ద్రోహబుద్ధితో దండెత్తినది- ఈ అయిదు సంవత్సరముల కష్టములను ఆశాభంగములను ఓర్చి మీరు ఏకముగా దురాక్రమణ నెదిరించినారు- యుద్ధక్షేత్రమునందే గాక పునర్నిర్మాణమున కూడ మీరు చేసిన ఘన కార్యమును ప్రపంచము మెచ్చుకొన్నది- ఒంటరిగా దురాక్రమణపరుల నెదిరించుట ఎట్టిదో చైనాకును బ్రిటిషు సామ్రాజ్యమునకును తెలుసును. నేడు మనము కలిసి సమిష్టి శత్రువుతో పోరాడుచున్నాము- నేడు మన పక్షమున సంయుక్త జాతుల సంపత్తి యున్నది-

మనము చేయవలసిన పని మున్నది. యూరపులో మధ్య ప్రాచ్యములో జరిగెడి యుద్ధము చైనా రక్షణలో ఒక భాగమే- అదేవిధముగా దూర ప్రాచ్య యుద్ధము బ్రిటిషు రక్షణలో భాగమే- చైనా ప్రజలు మీ దేశమైన సమస్త వస్తు, నైతిక, ఆధ్యాత్మిక సహాయము చేయుటకు మేము కృతనిశ్చయులమై యున్నాము- అంత్య విజయము మనదేనని మేము నమ్మకముతో నున్నాము. అవిచ్ఛిన్న [illegible] పరస్పర విశ్వాస గౌరవములపై ఆధారపడిన స్థిరమైన [illegible] ప్రస్తుత సంయోగము ప్రపంచములో అందరి ప్రజలకును శాంతిని, న్యాయమును చేకూర్చును-"

౪౦౦౦ మణుగుల గోధుమలు దాచుట

ధరలు హెచ్చిపోతున్న దేశ ప్రజలగోడుపై ధర అదుపు చేయుటకు నియుక్తుడైన అధికారి గోధుమలన్నిటిని శోధన చేయగా [illegible] లో దాచియుంచబడిన ౪౦౦౦ మణుగుల గోధుమలు దొరకెను. వాటిని విక్రయానికి పెట్టిరి- ఇట్లే ౨౦౦౦ మణుగులు [illegible] కూడా చేసిరి.

యుద్ధవార్తలు

మొదటిపేజీ తరువాయి

పూలను కూడ [illegible] చేయవలెనని [illegible] వారికి సూచించినారు-

అమెరికా యుద్ధపరిశ్రమలలో ఉత్పత్తి ఎక్కువ చేయుటకై త్వరలో కోటి మందిపని వారు అవసరము గా ఇతర పరిశ్రమలనుండి [illegible] స్త్రీలు మున్నగువారిని చేర్చు కొనవలసి [illegible] కర్తవ్యమును [illegible]

అమెరికా మున్నగు సంయుక్త జాతులవారలు ఉత్పత్తి చేయుచున్న నౌకల సంఖ్య శత్రువులచే ముంచి వేయబడుచున్న వారల నౌకల సంఖ్యకంటె ఇంకను ఎక్కువకాలేదనియున్నట్లు అమెరికా సంయుక్త రాజ్యపు [illegible] యొక్క అధ్యక్షుడు జారీ గావించిన తెలిపినాడు-

ఇప్పుడు అట్లాంటిక్ సముద్రంలో జర్మను జలాంతర్గాములను పోరాడుటకై అమెరికా వారి నౌకలతో పాటు బ్రిటను, కెనడా నౌకలు కూడ పనిచేయుచున్నవట.

పనామా కెనాల్ ప్రాంతములో జర్మను నౌకలకు [illegible] అమెరికాకు విద్రోహకరమైన పని చేయుచున్న [illegible] మందిని అరెస్టు చేసినట్లు అకీనాలు ప్రాంతములోని అమెరికా సేనల ప్రధాన కార్యాలయమువారు జూలై ౭వ తేదీన ప్రకటించినారు.

బ్రిటనులో ఆహారపదార్థాల స్థితి

జూలై ౬వ తేదీన లండనులో లార్డువూల్టను గారు ఉపన్యసించుచు "పటము మాదిరులను ఆహారముల సంబంధముల గమనించుడు-అందులో ఎంత మనము గోల్పోతిమో తిలకించుడు- మనవాళ్ళ [illegible] శత్రువు మన దేశములో [illegible] ... ఆ [illegible] ఆహార సామగ్రులు స్థితి ఏమి [illegible] గా చెప్పగలమని భావించగలరు-

యుద్ధంయెడ ఈజిప్టు వైఖరి-

ఈజిప్టులో జర్మనులకు అనుకూలముగా పని చేసిన [illegible] కలరు. కాని ఈజిప్టు సేనలు జర్మనులతో యుద్ధములో పోరాడునట్లు చేయుటకు ప్రజలందరు [illegible] చెప్పలేని [illegible] వ్రాసినాడు-

మడగాస్కరులో దక్షిణ ఆఫ్రికా సేనలు

మడగాస్కరులో ఇప్పుడున్న దక్షిణాఫ్రికా నుండి వచ్చిన సేనలు చేరినవి-పని చేయుచున్నవట-

బ్రిటనులో కనడా విమానాలు

బ్రిటనుకు ఇంకా ఎక్కువ కనడా విమానాలను చేర్చవలెనని [illegible].

బ్రిటిష్ పార్లమెంటు లార్డులసభ

సైన్యముయొక్క [illegible] జూలై ౬వ తారీకు నాటి సమావేశంలో లిబియాలో యుద్ధమును గురించి చర్చ జరిగినది-పలువురు సభ్యులు టోబ్రూక్ పతనమునకు [illegible] తెలిపి [illegible] సూచన చేసిరి. ప్రభుత్వ పక్షమున లార్డు క్రాన్బోర్న్ గారు ఉపన్యసించుచు టోబ్రూకు శత్రువులలో [illegible] జనరల్ ఆచిన్లెక్ నే [illegible] ప్రాచ్యములోని బ్రిటిషు సేనల ప్రధానాధిపతిగా [illegible] బ్రిటిషు ప్రభుత్వానికి గాని తెలియక టోబ్రూకులోని సేనలు శత్రువుకు లొంగిపోయినవని యు చెప్పిరి.

౧౩వ జూలై సోమవారం సాయంకాలము ౬-౩౦ గంటలనుండి శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయములో "భారతదేశ-స్త్రీల కర్తవ్యము" అను విషయమునుగూర్చి శ్రీమతి [illegible] గారు ఉపన్యసించెదరు-శ్రీమతి యల్- సత్యవతీ భాయి గారి అధ్యక్షతన [illegible] సభ ఆంధ్రయువతీ మండలి వారిపక్షాన జరుగుచున్నది-

నాగపూరులో హర్తాలు

నాగపూరులో ధరలెక్కువగానున్నవని ప్రజలు కొంతవరకు హర్తాలు జూలై ౪ తారీకున చేసిరి. ఈ హర్తాలును బట్టల మిల్లుల కార్మిక సంఘము వారు ఏర్పాటు చేసిరి-ధరలు ఎక్కువగా నున్నవని యు, చౌకగా ధాన్యాలు లభింపజేయుటకు ప్రభుత్వము వారు తగిన యేర్పాటులు చేయలేదనియు, వర్తకులు విపరీతలాభాలకతో ధరలను పెంచకుండునట్లు కూడ ప్రభుత్వము వారు శ్రద్ధవహించలేదనియు ఆక్షేపణ తెలుపుటయే ఈ హర్తాలుయొక్క ఉద్దేశ్యమని చెప్పబడినది-అధికారులు నాగపూరుకు కేవోటి [illegible] వారంలో ౧౫౦౦ బస్తాల గోధుమలు వచ్చినవనియు మరి ౨౦౦ బస్తాల గోధుమలు పంజాబునుండి రాగలవనియు తెల్పుచున్నారు-జూలై నెలమధ్య కాలానికి [illegible] బస్తాల చక్కెర లభించగలదని [illegible]-

మామూళ్ళ నిరాకరణ

[స్వ-వి] చందుపట్ల ౪-౯-౫౧ ఫ.

నల్లగొండ తాలూకాలోని చందుపట్ల గ్రామంలో ఆంధ్రజనసంఘము ఏర్పాటై దాదాపు సంవత్సరమునకు పైగా కావచ్చుచున్నది- కొన్ని సంవత్సరముల నుంచి ప్రజలు ప్రతివస్తు చెల్లించుచుండు దర్బారున పట్వారీ మరియు గిర్దావర్ మామూళ్ళు చెరసూపాడు [illegible] ఇంచుమించు ప్రకారము ఇష్టము లేనప్పటికిని చెల్లించుచు వచ్చుచుండిరి-కాలము బాగు లేనందున ఆ ప్రజలు శక్తులై అట్టి మామూళ్ళనిచ్చుటకు గట్టిగా నిరాకరించిరి.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B.L